నెక్కొండలో రైళ్ల హాల్టింగ్‌పై

రైల్వే మంత్రికి ఎంపీ, ఎమ్మెల్యేల వినతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ రైల్వే స్టేషన్ ఏడు మండలాల ప్రజలకు అందుబాటులో ఏకైక రైల్వే స్టేషన్‌గా సేవలందిస్తున్నందున ఇంటర్సిటీ ట్రైన్ శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించడంతో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇప్పించాలని కోరుతూ రైల్వే శాఖ మంత్రికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ పోరిక బలరాంనాయక్ విజ్ఞప్తి చేశారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవను కలిసి



ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైల్లో పునరుద్ధరణతో పాటు నూతనంగా శాతవాహన, చార్మినార్, నవజీవన్, షిరిడి, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకు నెక్కొండలో ఆల్టింగ్ ఇవ్వాలనీ కోరుతూ వినతిపత్రం అందించినట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ ఓ ప్రకటనలో వెల్లడించారు. కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్వినివైష్ణవ్ కలిసిన సందర్భంగా నెక్కొండ రైల్వే స్టేషన్లో ఉన్న పలు సమస్యలు మూడో ప్లాట్‌ఫారంపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బుకింగ్ కౌంటర్‌తో పాటు షెడ్ల నిర్మాణాలను పరిష్కరించాలని కోరినట్లు పేర్కొన్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ జీఎంకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. నెక్కొండ రైల్వే స్టేషన్‌లోని పలు సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ నియమించాలని చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జెడ్పిటిసి సింగులాల్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఆర్డిఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని

నవతెలంగాణ-పర్వతగిరి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డీపీఎం భవాని అన్నారు. మండలంలోని ఇల్లంద పద్మశాలి ఫంక్షన్‌హాల్‌లో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఇంటి ఆవరణ, ఖాళీ ప్రదేశాల్లోనూ, పరిసర ప్రాంతాల్లో నీటి గుంటలలో నీరు



నిలవకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. నిల్వ వున్న నీటిలో దోమల సంతతి పెరిగి, వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో వ్యాధుల బారిన పడి తీవ్ర నష్టాలను చవిచూడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎంలు వీర్ల వేణు, సుధాకర్, సీసీ గోలి కొమురయ్య, వీవో అధ్యక్ష, కార్యదర్శులు, ఎండీ నజీమా స్వప్న, ఎండీ జహీరాభాను, మోడెం సుమలత, కవిత, హర్షవర్ధిని, మాధవి, రాధిక, మమత, వివో ఏలు తక్కలపల్లి శోభ, ఆకుల స్రవంతి, రమ్య, కత్తి స్రవంతి, రమ పాల్గొన్నారు.

పర్వతగిరి మండలంలోని ఏనుగల్లులో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ పరమాత్మ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలలో,నీరు నిల్వ వుండ కుండా చూసుకోవాలని సూచించారు. భోజనానికి ముందు ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం టి.కష్ణమూర్తి, సీసీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, మహిళా సంఘాలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

ఇందిరా మహిళాశక్తి పథకంపై అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

మహిళల అభివద్దే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. వర్ధన్నపేట పురపాలక సంఘంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం



2024-25 వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వారి కోసం బడ్జెట్‌లో వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి రూపకల్పన చేసిందన్నారు. ఈ పథకం ద్వారా 63లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,మున్సిపల్ కమీషనర్ జోనా, మెప్మా డి.ఎం.సి రేణుక, ఏడీఎంసీ వహిదా, రిసోర్స్ పర్సన్ మరియు మహిళా సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యక్తి మరణానంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. గురువారం కాశి బుగ్గ ప్రాంతానికి చెందిన భవిరిశెట్టి విజయకుమార్ (64) అనా రోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్




ఆధ్వర్యంలో విజయ కుమార్ నేత్రాలను వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు రాజేంద్రప్రసాద్ ద్వారా నేత్ర సేకరణ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ విజయ్ కుమార్ నేత్ర సేకరణ ద్వారా ఇద్దరు అంధులకు చూపునిచ్చి అమరజీవిగా నిలిచారని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలన్నారు. అనంతరం విజయ్‌కుమార్ భార్య శ్రీదేవి కుమారులు శ్రావణ్, ప్రశాంత్‌లను అభినందించి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. నేత్రదానానికి ముందుకు వచ్చేవారు మరిన్ని వివరాలకు సెల్: 8790548706 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగమణి, మురళీకష్ణ, పినాక పాణి తదితరులు పాల్గొన్నారు.

29ఫీట్లకు చేరిన 'పాకాల' నీటిమట్టం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాకాల సరస్సులోకి గురువారం సాయంత్రానికి 29 ఫీట్ల నీరు చేరి పాకాల సరస్సు అలుగుపడడానికి మూడు ఫీట్ల దూరంలో ఉంది. సరస్సు మొత్తం 31ఫీట్లు కాగా మరో మూడు ఫీట్లు నీరు చేరితే సరస్సు అలుగు పోస్తుంది. పాకాల సరస్సులోకి నీరు చేరి నిండుకుండలా మారడంతో



రైతన్నలు జోరుగా వరి నాట్లు ప్రారంభించి కొంత మేరకు నాట్లు సైతం పూర్తయ్యాయి. రెండు పంటల సాగుకు నీరు సరిపోతుందని ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చేవారం లోపు పాకాల సరస్సు అలుగు పోస్తుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వయోనాడ్ బాధితులకు తక్షణ సాయం

మంత్రి సీతక్కకు రూ.2లక్షల చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

ప్రకతి విపత్తు ద్వారా భయంకరంగా వర్షాలు కురువడంతో కేరళ (వయోనాడ్)లోని ప్రజల పరిస్థితి సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉండగా మంత్రి సీతక్క ఆదేశాల



మేరకు మానవతాధృకృతంతో రూ.2లక్షల చెక్కును కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ గురువారం సీతక్కకు అందజేశారు. బాధితుల కోసం యువజన కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు.

కలెక్టర్‌చే గణిత పుస్తక ఆవిష్కరణ

రచయిత సుతారి మురళీధర్‌ను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం పత్తిపల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ రచించిన ఎన్రిచ్మెంట్ ఇన్‌బేసిక్ ఆపరేషన్సు ఆఫ్ మ్యాథమెటిక్స్ అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. విద్యార్థి ప్రాథమిక దశ నుండే గణితంపై పట్టు సాధించాలన్నారు. పుస్తక రచయిత మురళీధర్ మాట్లాడుతూ గణితంలోని చతుర్విధ ప్రక్రియలు నేర్చుకోవడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సంఖ్యల, బిన్నాల, దశంశాల, కరెన్సీ, ద్రవాల, సమయం, దూరం, భారం, బీజీయ సమాసాల, పూర్ణంకాల.. వంటి 10అంశాల్లో కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం వివరంగా రాసినట్టు తెలిపారు. హైస్కూల్, యూపీ స్కూల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే సెల్ఫ్ లెర్నింగ్ మెటీరియల్ అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర రచయిత సుతారి మురళీధర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ. రాజు, వి. శ్రీనివాస్, పివి. శ్రీనివాస్, ఎస్ రజిత, టి సుమతి పాల్గొన్నారు.

రైతులకు శాపంగా తూముల లీకేజీలు

బుడుగుగా మారుతున్న పొలాలు

నిరుపయోగంగా మారిన 60ఎకరాలు

రైతులకు గుదిబండగా ఖరీఫ్ వరి సాగు



నవతెలంగాణ-నెక్కొండ

ఆరుగాలం శ్రమించే రైతన్నకు పంట చేనులోనే ఏడాదంతా కష్టించి తన కష్టాన్ని తగ్గ ఫలితాన్ని వెతుకుంటాడు. అలాంటి భూములే నేడు అన్నదాతకు నిరుపయోగంగా మారడంతో దిక్కుతోచన స్థితిలో దిగాలు పడుతున్నారు. రైతుకు పంట చేను చదునుగా ఉంటేనే శ్రమను నమ్ముకుని ఆ భూమిలో ఆరుగాలం శ్రమించి పంటలను సాగుచేసి దిగుబడులను ఆశిస్తాడు. ఆ భమిని నమ్ముకున్న రైతుకు భూమే నిరుపయోగంగా మారితే ఆ రైతు నేడు దిక్కులేని పరిస్థితితో ఆందోళనలో పడిపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యంతో అన్నదాత ఆగమై పోతున్నాడు.

రైతుల వరి పంటల సాగుకు వర్షపు నీటితో పాటు రైతులకు బాసటగా ఆయా గ్రామాల్లోని చెరువుల నీరే జీవనాధారంగా నిలుస్తూ సమృద్ధిగా పంటలకు నీరందుతుంది. కానీ ఆ చెరువు తూముల లీకేజీ కారణంగా నేడు పంటల పొలాలన్నీ బీడు భూములుగా మారే పరిస్థితి తలెత్తింది. నెక్కొండ మండలంలో నెక్కొండ ఊర చెరువు తూముల నుంచి గత రెండేళ్లుగా నీరు లీకేజి కావడంతో చెరువు కింద సాగులోని భూములకు నీరు చేరి దిగబాటు(బుడుగు)గా మారండంతో ఆ భూముల్లో సాగు నిలిచిపోయింది. రెండేళ్లుగా వరి పంటల సాగు నిలిచిపోవడంతో ఆభూములన్ని బీడులు మారిపోయాయి. దీంతో ఆ సాగులేని భూముల్లోకి జమ్ము(తుంగ) విస్తారంగా చేరడంతో నీరు వెళ్ల పరిస్థితి లేక, జమ్ము తొలగించడం భారంగా మారడంతో రైతులు తక్కువ రేటుకే భూములను విక్రయించుకుని పరిస్థితులు నెలకొన్నాయి. వరి పొలాల్లో పండిన వడ్ల గింజలతో ఆ రైతులు తమ ఇళ్లలో తిండిగింజలు వాడుకునే స్థితి నుంచి నేడు ఆ భూములు సాగులో లేకపోవడంతో పాటు తిండి గింజలను కొనుకునే పరిస్థితి దాపురించింది.ఈ పరిస్థితి అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినప్పటికీ పట్టించుకోక పోవడంతో అన్నదాతలు ఆక్రందన చెందుతున్నారు.ఈ చెరువు కింద సుమారు 60ఎకరాల వరకు జమ్ముతో భూములన్నీ నిరుపయోగంగా మారాయి.

ఈ సమస్య నెక్కొండతో పాటు పలు గ్రామాల్లో చెరువుల కింద సైతం ఇదే పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల్లోని రైతులు చెబుతున్నారు. రైతులే దేశానికి అన్నం పెట్టే అన్నదాత అంటున్న ప్రభుత్వాలు రైతుల సమస్యలు తీర్చడంలో మాత్రం విఫలమౌతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెక్కొండలోని ఊర చెరువు కింద ఉన్న పంట చేళ్ల జమ్ము మెలవడంతో బీడు భూములుగా మారాయి. అన్నదాత అవస్థలు తప్పడంలేదు. రెక్కాడితేగాని డొక్కాడని రైతులకు దు:ఖాన్ని మిగులుస్తోంది. దీనికి తోడు స్థానికంగా ఉండే కూలీలకు ఉపాధి లేకుండా పోతోంది. మిషన్ కాకతీయలో చేపట్టిన చెరువు మరమ్మతుల్లో తూములను పట్టించుకోకపోవడంతో ఆతూములు నేడు నిరూపయోగ మయ్యాయి. మిషన్ కాకతీయలో కాంట్రాక్టర్ మట్టి పని చేసి కట్టతూము మరమ్మతులు మరవడంతో నేడు ఆ తూములు రైతులకు శాపంగా మారాయి. ఏళ్ల తరబడిగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో గత ఐదేళ్లుగా నీరు లీకేజీగా మారడంతో పోలాలన్ని బుడుగుగా మారి అన్నదాతల అవస్థలు తప్పడంలేదు. బీడు భూములుగా మారిన సాగు భూములు సాగులోకి రావాలంటే తక్షణమే తూముల మరమ్మతుకు పూనుకోవాలన్నారు. బీడు భూములుగా మారి పంట పోలాలు సాగులోకి వస్తే రైతులకు దిగుబడులతోపాటు వందలమంది కూలీలకు ఉపాధి దోరుకుతుంది. అన్నంపెట్టే బీడ్డైన సాగు భూములు సాగులోకి తీసుకురావాలంటే ఆ తూములకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.


మా పొలం బుడుగుతో బీడుగా మారింది

మా పొలం మీదునుంచి చెరువునీరు విపరీతంగా వెలుతుండడంతో ఆ పొలం దిగబడుతుంది. పొలంలో మూడేళ్ల క్రితం సాగు చేశాం. నేడు ఆ పొలం దిగుబాటు బుడుగుగా మారడంతో సాగుకు పనికి రాకుండా పోయింది. ఏడాది పొడవునా పొలం మీద నుంచి నీరు పోతుండడంతో భూమి సాగులోకి రాకపోవడంతో పాటు విపరీతంగా జమ్ము(తుంగ) మొలిచి పొలం కానరాకుండా పోయింది.ఇప్పటికైనా అధికారులు తూముల లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలి.

రామారపు వెంకటమ్మ (మహిళా రైతు)

పొలం దున్నేందుకు ట్రాక్టర్ డ్రైవర్ల వస్తలేరు

మా పొలాన్ని దున్నేందుకు ట్రాక్టర్లు డ్రైవర్లంతా వస్తలేరు. ఆ పొలాలో దిగితే ట్రాక్టర్ దిగబడుతుందని, ఎవరికీ చెప్పినా ఎవరూ వచ్చి పొలం దున్నడంలేదు. దీంతో పొలం సాగు చేస్తలేను. పొలం ఉండి కూడా బయట బియ్యం కొనుక్కోని తింటున్నాం. పొలం నుంచి ఏడాదంతా నీరు పారుతుండడంతో బురదగా ఉండ డంతో పిచ్చి మొక్కలు, జమ్ములాంటిది మొలిచింది.



చెరువు తూముల్లో నుంచి నీరు లీకేజి కావడంతో పోలాలన్ని బీడులుగా మారిపోయాయి.

బైరు రాజాలు (రైతు)

పరిహారం చెల్లింపునకు వేగంగా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ఇన్నర్ రింగ్‌రోడ్ భూ నిర్వాసితులకు పరి హారం చెల్లింపునకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఈనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఇన్నర్‌రింగ్‌రోడ్ కోసం భూములు తీసుకొన్న రైతులకు పరిహారం చెల్లింపు, క్రీడానగరం ఏర్పాటుకు భూమి గుర్తింపుపై



సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్‌రింగ్ రోడ్డుకు భూములు ఇచ్చిన తిమ్మాపూర్, ఖిలా వరంగల్ గొర్రెకుంట ఏనుమాముల రైతులకు త్వరితంగా పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకో వాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్లో స్పోర్ట్స్ స్టేడియం క్రీడా నగరం ఏర్పాటు చేసేందుకు నగర పరిసరాల్లో 50నుంచి 100 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆర్‌డీఓకు సూచించారు. కుడా చైర్మన్ ఈనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ వరంగల్‌కు స్పోర్ట్స్ స్టేడియం ఆవశ్యకత ఎంతైనా ఉందని, నగర పరిసరాల్లో క్రీడా నగర్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో కష్ణవేణి, కుడా పిఒ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్రావు, కలెక్టరేట్ సూపరిన్టెండెంట్ చంద్రశేఖర్, తహసీల్దార్లు నాగేశ్వరరావు, రియాజుద్దీన్, ఇక్బాల్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పిట్టల నరసయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. గురువారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో పిట్టల నరసయ్య ఇల్లు గ్యాస్ పేలి ఇల్లు దగ్ధం కాగా సీపీఐ(ఎం) మండల కమిటీ బాధితుడిని పరామర్శించి ఆర్థికసాయంతో పాటు 50కిలోల బియ్యం, బట్టలు, నిత్యవసర సరకులను అంద



జేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సర్వస్వం కోల్పోయిన బాధితుడు నరసయ్యను ప్రభుత్వం వెంటనే ఆదుకుని పక్కా ఇల్లు నిర్మించి, కోల్పోయిన బంగారం, డబ్బు, ఇతర సామాగ్రిని అందించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని గ్యాస్ కంపెనీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పొదిల్లా చిట్టిబాబు, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, సోమ మల్లారెడ్డి, అంబాల మురళి,సూర్యనారాయణ, ఉపేంద్రచారి, కవిత, రాజేశ్వరి, అశోక్, పల్లపు రాజు, పిట్టల అరుణ్, గజ్జి నరసయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటా

త్వరలోనే జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కొండా దంపతులను నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. గురువారం ఓ సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 32,35,37వ డివిజన్ల కార్పొరేటర్లు పల్లం పద్మా రవి, సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కొండా



మురళీధర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మురళీధర్‌రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్పొరేటర్లు ఇక నుంచి తమ కుటుంబ సభ్యులను, ప్రజల సమస్యలపై ఎప్పుడైనా తనను కలువవచ్చునన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ భవనం ఇక్కడ కట్టడం సరైనది కాదని పక్కనే ఆయిల్ ట్యాంక్‌లు ఉండడం వల్ల ప్రమాదం ఉందన్నారు. ఇదే విషయాన్ని తాను నాటి సీఎం కేసీఆర్‌కు దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వరంగల్ నగర అభివద్ధికి మరో రూ.500కోట్లు మొన్నటి బడ్జెట్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టించారని తెలిపారు. వరంగల్ తూర్పులో పనిచేసే జర్నలిస్టులకు త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తామన్నారు. తాను 45ఏండ్లుగా ప్రజా జీవితంలో ఉన్నానని, ఏనాడు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని తెలిపారు. పేదలకు సాయం చేయాలని తన తల్లిదండ్రులు తనకు చెప్పారని వివరించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరి వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని తనకున్న 12 ఎకరాల భూమి అమ్మి ఎన్నికలలో పోటీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, నాయకులు గోపాల నవీన్‌రాజ్, ఎండీ అయూబ్, శంకర్‌రెడ్డి, స్వప్న మురళి, దాసరి రాజేష్, కూచన రవీందర్, జారతి రమేష్, పద్మ, రాజేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

పంట రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ దివాకర్ టీఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం అందించిన వ్యవసాయ రుణమాఫీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలోని కెనరా బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులను, ఖాతాదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కెనరా బ్యాంకు ద్వారా ఎంత మంది రైతులకు లబ్ది చేకూరిందని బ్యాంకు మేనేజర్‌ను, ఫీల్డ్ ఆఫీసర్‌ను అడిగి తెలు



సుకున్నారు. రైతుల వ్యవసాయ రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇతర రుణాలతో ముడిపెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్న రైతుల ఫిర్యాదులను పరిగణలకు తీసుకొని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదే శించారు. తాడువాయి బ్రాంచ్‌లో మహిళా సంఘాల రుణాలు కడితేనే వ్యవసాయ రుణమాఫీ అవు తుందని చెప్పడంతో రైతులు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ ఏఈ ఓను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దగ్గరుండి సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి కె జితేందర్ రెడ్డి ఏఈవోలు భూపాల్‌రెడ్డి, దాదా సింగ్ పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలి

మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు

అసెంబ్లీ సాక్షిగా నిండు సభలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు



భట్టివిక్రమార్క అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే క్షమాపణలు చెప్పాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో మహిళా మంత్రిగా ఉన్న సీతక్క సైతం ఎమ్మెల్యేకు జరిగిన అవమానంపై నోరు మెదపకపోవడం బాధాకరమని, మహిళా లోకాన్ని అవమానపర్చడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

అకాడమిక్ క్యాలెండర్‌ను అనుసరించి పాఠశాలలను నిర్వహించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

నవతెలంగాణ-ములుగు

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓ జి.పాణిని, సెక్రెటరీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అకడమిక్ క్యాలెండర్‌ను గురువారం ఆవి ష్కరించారు. ఈ సంధర్భంగా డిఈఓ జి.పాణిని మాట్లాడుతూ జిల్లా లోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రాలకు అకడమిక్ క్యాలెండర్లు పంపి స్తామని,



ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకి సంబంధిత సీఆర్పీల ద్వారా అందజేయనున్నట్టు తెలిపారు. ఆ క్యాలెండర్‌ను అనుసరించి పాఠశాలలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ విద్యా సంవత్సరం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకుని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకుకషి చేయాలని సూచించారు. సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి సూర్యనారాయణ, డీఈవో కార్యాలయ కో ఆర్డినేటర్లు మల్లారెడ్డి, సాంబయ్య, రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో సామల శ్రీనివాసులు, డీసీఈబీ బోర్డు సభ్యులు వినోద్ కుమార్, కార్యాలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సతీష్, విక్రమ్‌రాజ్ పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు శ్రేష్ఠం

డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా

నవతెలంగాణ-టూరునాగారం (ఐటీడీఏ)

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బెస్తవాడ 1అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారో త్సవాలను నిర్వహించారు. సందర్భంగా పాల్గొన్న డీడబ్ల్యూఓ ప్రారంభించి మాట్లాడారు. ప్రాజెక్టు పరిధిలో ఉన్న 206 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక కిలో రాగి పిండి, ఒక కిలో బెల్లం పొడి సరఫరా



చేసినట్టు తెలిపారు. అనంతరం సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను వర్కర్ మౌనిక బాలింతలు, గర్భిణులకు వివరించారు. ఐదు రకాల సేవలను అందిస్తామన్నారు. స్త్రీలు ఏదైనా సమస్య ఉంటే 181, 1098, 112కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అఫ్రీన్, ఎంపీపీఎస్ స్కూల్ హెచ్ఎం అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, శ్రీలత, తరంగిణి, విజయనిర్మల, సోమలక్ష్మి, పద్మలత పాల్గొన్నారు.

ములుగు : బిడ్డకు తల్లి ముర్రుపాలతోనే ఆరోగ్యమని ములుగు ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీకాంతమ్మ తెలిపారు. ఎస్టీ కాలనీ అంగన్వాడి సెంటర్‌లో ఆగస్టు1 నుండి 7వరకు జరిగే అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం ముర్రుపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టాలని సూచించారు. మొదటగా వచ్చే పసుపు పచ్చని పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని, కాబట్టి ప్రతి తల్లి బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ఆ పాలను పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్పర్ నజీయా ఫరిహీన్, గర్భిణులు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో ప్రతీ పనికో రేటు

- పైసలివ్వనిదే పని చేయని అధికారులు
- సర్వే నివేదిక కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే !!



నవతెలంగాణ-కమలాపూర్

తహశీల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇవ్వనిదే పని జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గత మే నెలలో తహశీల్దార్ మాధవి ఏసీబీకి పట్టుబడిన విషయం మరువక ముందే ఇదే కార్యాలయంలోని ఉద్యోగులు ప్రతీ పనికి పైసలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిబద్ధతతో పనిచేయాల్సిన అధికారులే నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం పట్టాపాస్ బుక్కు లేనిదే రిజిస్ట్రేషన్ చేయకూడదని నిబంధనలో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం నిబంధనలను తుంగలోతొక్కి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. రేషన్‌షాప్ డీలర్ల వద్ద రూ.500ల చొప్పున ప్రతిడీలర్ వద్ద వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమి సర్వే చేసిన నివేదిక కావాలన్నా డబ్బులు ఇవ్వనిదే సర్వేరిపోర్ట్ ఇవ్వడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తహశీల్దార్ కార్యాలయం అవినీతికి అడ్డంగా మారిందని కార్యాలయానికి రావాలంటే డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. విరాసత్ చేయాలన్న డబ్బులు ఇవ్వనిదే పని జరగడం లేదని ఏదో ఒక సాకు చూపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి అధికారులకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

కుడా చైర్మన్ ఇనుగాలను కలిసిన టీజీఓస్

నవతెలంగాణ-సుబేదారి



నూతనంగా కుడా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని టీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కారెం రవీందర్‌రెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళుతుండగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీవో సంజీవరెడ్డి, జిల్లాకార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, నాగనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు కిరణ్ కుమార్, కోల రాజేష్ కుమార్, రత్నవీరాచారి, సుమలత, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీడీ డీటీఓ శ్రీనివాస్‌కుమార్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-సుబేదారి



నూతన డిప్యూటీ డైరెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్‌ను టీజీఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, నాగనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు కిరణ్ కుమార్, కోల రాజేష్‌కుమార్, అన్వర్ హుస్సేన్, చంద్రశేఖర్, రవీంద్ర, రాజేష్ కుమార్, రవి ప్రసాద్, శ్రీనివాసులు, ఈశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హలో బీసీ... ఛలో పంజాబ్

నవతెలంగాణ-నయీంనగర్



ఆగస్టు 7న జరిగే ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీలవాటా బీసీలకు దక్కాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. గురువారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బీసీసంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న పంజాబ్‌లోని అమృతసర్‌లో జరిగే జాతీయ ఓబీసీ 9వ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవికృష్ణ మాట్లాడుతూ దేశ జనాభాలో 60శాతం ఉన్న బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, అన్నారపు యాకయ్య, తౌటం రవీందర్, తమ్మెలా శోభరాణి, అనుమాండ్ల విద్యాసాగర్, చిప్ప వెంకటేశ్వర్లు, కాసాగోని అశోక్ గౌడ్, అరేగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మర్రిపల్లిగూడెంలో వైద్యశిబిరం

నవతెలంగాణ-కమలాపూర్



నేడు మండలంలోని మర్రిపల్లిగూడెంలో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కమలాపూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ గురువారం తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు.

రేపు ఎస్సార్ యూనివర్శిటీలో ద్వితీయ స్నాతకోత్సవం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శనివారం ద్వితీయ స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎస్సార్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. అర్చనరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శనివారం జరిగే ద్వితీయ స్నాతకోత్సవం సమావేశానికి ముఖ్య అతిథిగా సిఎంట్ చైర్మెన్ డాక్టర్ బివిఆర్.మోహన్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సార్ విశ్వవిద్యాలయం 2020లో ప్రైవేటు విశ్వవిద్యాలయంగా ఆమోదించబడిందన్నారు. ఎస్సార్ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు మారుపేరన్నారు. 2002 లో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమైందని ఇది అంచెలంచెలుగా ఎదిగి న్యాక్, ఎన్ బీఏ, యూజీసీ అక్రిడిటేషన్ లు సాధించిందన్నారు. 2023లో జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ విభాగంలో 98వ స్థానం సాధించిందన్నారు. నూతన ఆవిష్కరణలతో జాతీయ స్థాయిలో ఆటల్ ర్యాంకింగ్‌లో ప్రథమస్థానం సాధించిందని యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనలు, ప్లేస్ మెంట్స్, ఇన్నోవేటివ్, కరికులంలతో ఈ విజయాలు సాధ్యమైందన్నారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీల ప్రధానం, గౌరవ డాక్టరేట్ ప్రదానం, పూర్వవిద్యార్థుల సత్కారం, కాంక్లేవ్, కూసింగ్ ఆఫ్ క్యాప్స్, అధికారిక ఊరేగింపు కార్యక్రమం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాందేశ్ ముఖ్, డాక్టర్ ఎస్.సుమన్ కుమార్, డీన్లు, హెడ్స్, ప్రెస్, పబ్లిసిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

అపరిచిత లింక్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సుపరిచితుల మొబైల్ ల ద్వారా వచ్చే అపరిచిత లింక్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్ డిఎఫ్ సీ అగ్రికల్చర్ లోన్ మేనేజర్ పొన్నోజు శివప్రసాద్ ఖాతాదారులను కోరారు. బుధవారం హెచ్ డీఎఫ్ సి బ్యాంక్ ఖాతాదారుడు పాపిశెట్టి శ్రీధర్ ఆండ్రాయిడ్ ఫోన్‌నెంబర్‌తో సహా హాక్ కావడంతో అప్రమత్తమైన అగ్రికల్చర్ లోన్ మేనేజర్ గా నా వంతు బాధ్యతగా ఖాతదారుడిని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఖాతాదారుడి సెల్ నెంబర్ హ్యాక్ కావడం వల్ల అతని సన్నిహితుల వాట్సాప్ గ్రూపులో అపరిచిత లింక్ పంపించి అతన్ని నష్ట పరిచే విధంగా మెసేజ్ లు పంపడం జరిగిందన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఆగస్టు 1న ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు లోకని తిరు పతి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం చాలా సంతోషంగా, ఉత్సాహంగా జరుపుకునే వారమని కానీ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం పథకం అమలు చేయడంతో ఆటోకార్మికుల జీవితాలు దుర్భరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం అమలుతో మండలంలోని 1500 ఆటోకార్మికులు తన జీవన ఉపాధిని కోల్పోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు నెలకు రూ.12వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కొన్నే దేవేందర్ రెడ్డి, వినయ్ గౌడ్, అంచనగిరి రవి, అంబాల సుమన్, వెంకటేష్ యాదవ్, కోరే రాజ్ కుమార్, అయితే సంపత్, రమేష్, కుమారస్వామి, అంబాల చేరాలు, సంజీవ్, కడారి లక్ష్మణ్, గొర్రె సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9 వరకు బ్రిడ్జి ప్రారంభించేలా చర్యలు





- కబ్జాలకు గురైన ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తాం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నయీంనగర్ పెద్దమోరి నిర్మాణ పనులను శరవేగంగా జరుగుతున్నాయని సెప్టెంబర్ 9 వరకు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నగరమేయర్ గుండుసుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజుల్లోనే కబ్జాలకు గురైన ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తున్నాం కాబట్టి ఇటీవలే కురిసిన వర్షాలకు గత చర్యలు పునరావతం కాలేదన్నారు. బ్రిడ్జి పనులతో పాటు పాదాచారుల మార్గం, మోరి పనులను కూడా నిర్ణత సమయంలో పూర్తి చేస్తామన్నారు. పాలక వర్గం, అధికారులు సమిష్టిగా సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బ్రిడ్జి పనులను కూడా వేగవంతం అయ్యేలా ఇప్పటికే డిజైన్‌ల కోసం కలకత్తా బృందంతో మాట్లాడటం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో బట్టి శ్రీనివాసరావు, ఈవి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకన్న, మానస రామ్ ప్రసాద్, చీకటి శారదా ఆనంద్, గుంటి రజిత శ్రీనివాస్,రాజు జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాలు బంకసరళసంపత్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, రహీమున్నీసా బేగం, మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓబీ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ఎన్‌జీఓస్ కాలనీ : కాజీపేట వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని వరంగల్ వెస్ట్ ఎ మ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే అధికారులు ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసికమిషనర్ అశ్విని తానాజీవాకడే, కార్పొరేటర్ ఎలకంటి రాములు, ఆర్అండ్‌బి ఎస్ఈ నాగేంద్రరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత మత్తు పదార్థాలకు బానిసలుగామారి తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై కేయూసి పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందన్నారు. ఈ ప్రమాదంబారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలన్నారు. కేవలం క్షణికా నందం కోసం మత్తుపదార్థాలను సేవించడం ద్వారా తాము అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలిపోతుందన్నారు. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదనకోసం గంజాయిలాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దన్నారు. ఎన్నో ఆశలతో తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించి వారి బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంత వేదనకు గురవుతారో అర్థం చేసుకోవాలన్నారు. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందన్నారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభా గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఈ విభాగం ప్రత్యేకతన్నారు. ఎవరైన మత్తుపదార్థాలు అమ్మినా, సేవించినట్లు మీ దృష్టికి వస్తే 8712584473 సెల్ నెంబర్‌కు సమాచారం అందించి మత్తు పదా ర్థాల నియంత్రణకు సహకరించాలన్నారు. పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని హామీ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను గంజాయి రహిత పోలీసు కమిషనరేట్ గా మారుద్దామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, హనుమకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, నార్కోటిక్ విభాగం ఏసీపీ సైదులు, కిట్స్ ఇంజరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ రెడ్డి, కేయూసి ఇన్స్ స్పెక్టర్ సంజీవ్, నార్కోటిక్ విభాగం ఇన్ స్పెక్టర్ జవ్వాజి సురేష్‌తో పాటు కిట్స్ కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ కె.శ్రీధర్, ఇతర సభ్యులు డాక్టర్ పి.నాగార్జునరెడ్డి, రిజిష్టర్ ప్రొఫెసర్ ఎం.కొమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పొంగిలి రమేష్ రెడ్డి, పీఆర్ఓ డాక్టర్ పి.ప్రభాకరాచారి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదాకు నాణ్యమైన కెపాసిటర్లు అమర్చుకోవాలి



- టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి
- దుర్గంపేటలో విద్యుత్ అధికారుల పొలంబాట

నవతెలంగాణ-దామెర

విద్యుత్ ఆదాకు రైతులు నాణ్యమైన కెపాసిటర్లను అమర్చుకోవాలని సంస్థ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుర్గంపేటలో గురువారం విద్యుత్ అధికారులు నిర్వహించిన పొలంబాట కార్యక్రమానికి సీఎండి ముఖ్య అతిథిగా హాజరై రైతులతో మాట్లాడుతూ నాణ్యమైన కెపాసిటర్లను అమర్చు కోవాలని కెపాసిటర్లను అమర్చుకోవటం వలన విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు ఉండవని దీని వలన మోటార్లపై భారం పడదని వివరించారు. రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా వాటి పరిష్కార మార్గమే ఈ పొలం బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.

అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటారని అన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు వినియోగదారులు రైతులు మోటార్ దగ్గర ఎర్తింగ్ సరిగా ఉందో లేదో చూసుకోవాలని అన్నారు. సర్వీసు వైర్లుఅతుకులు లేకుండా చూడటం, ఇనుప డబ్బాలకు వాడకుండా ప్లాస్టిక్ డబ్బాలను వాడాలని అన్నారు. రైతులు తడిచేతులతో మోటార్లను ఆన్ చేయవద్దని ఏదైనా ప్లాస్టిక్ పరికరంతో కానీ లేదా కర్ర సాయంతోగాని చేయాలన్నారు. సొంతంగా ఫ్యూజ్ వైర్లు మార్చే పని చేయకూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఈ కిషన్, ఎస్ఈ వెంకటరమణ, డిఈ సౌమ్యనాయక్, శ్రీధర్‌చారి, ఏడిఈ దేవేందర్, ఏఈ గుర్రం రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ పరం చేసి ఆదానీ, అంబానీలకు కట్టబెట్టి ప్రజాధనాన్ని కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్నటువంటి పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014 లో మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దొంగ హామీలు ఇచ్చి ఈ దేశంలో మోడీ ప్రభుత్వం గద్దెనెక్కిందని, అలాగే నల్లధనాన్ని బయటకి తీసుకు వస్తామని చెప్పి ఎక్కడ కూడా ఒక లక్ష రూపాయలు కూడా వెలికి తీయలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వానికి ఓటమి ఈ భారత దేశ ప్రజల చేతుల్లో తప్పది వారు తమ ఓటు హక్కుతో ఈ ప్రభుత్వాన్ని గద్దదింపి సరైన సమాధానం చెబుతారన్నారు.

ప్లంబర్, టైల్స్ కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ

నవతెలంగాణ-సుబేదారి



ప్లంబర్, టైల్స్ కార్మికులకు ఉచితంగా కార్మిక శాఖ గుర్తింపు కార్డులను హంటర్‌రోడ్ వైభవ్ ఎంటర్ ప్రైజస్ యజమాని గుండేటి నరేంద్ర కుమార్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే విధిగా లేబర్‌కార్డ్స్ ఉండాలన్నారు. లేబర్ కార్డ్ లేని కార్మికులకు ఉచితంగా లేబర్ కార్డ్స్ ఇప్పిస్తానని కొత్త లేబర్ యాక్ట్ ప్రకారం లేబర్ కార్డ్ లేని కార్మికులను పనిలోకి రానివ్వవద్దని ఆర్డర్స్ వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యామ్ సుందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత, ఆశీర్వాద పైప్స్ సేల్స్ మేనేజర్ రాజేష్, నీలిమా, కనకయ్య, రొడ్డబోయిన రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా స్థానిక పోలీసులు బీఆర్ఎస్ నాయకులను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ఇది ప్రజా పాలన కాదు రాక్షసపాలన అని ప్రజాస్వామ్యబద్దంగా నిరసన తెలుపుతుంటే, అక్రమంగా అరెస్టు చేయడం అనైతికమన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్‌చైర్మన్ శేషగిరి, నాయకులు తంగెడ నగేష్, కడారి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడమహేందర్,గొల్లె మహేందర్, గోడిశాల వినయ్‌గౌడ్, మహిపాల్ రెడ్డి, విక్రమ్ గౌడ్, మదర్, చిట్టిగౌడ్, దేవేందర్ రావు, సాంబమూర్తిగౌడ్, నాగేశ్వర్, కమలాకర్ రావు, కొమురయ్య, సమ్మయ్య, బాబు, వెంకటేష్‌యాదవ్,రాజ్‌కుమార్, ప్రహల్లాద రావు, సుధాకర్, అంజాద్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ గురువారం డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల పైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తే సామాన్య ప్రజలను ఎలా గౌరవిస్తారని మండిపడ్డారు.

ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షుడిగా శేఖర్

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన తూర్పాటి శేఖర్ ను ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు ఆయన స్థానంలో తూర్పాటి శేఖర్ ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అనంతరం శేఖర్‌ను పార్టీ కండువా కప్పిసత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైనాల కుమారస్వామి, సాదు నాగరాజు, కొమ్ముల విష్ణు, పల్లెబోయిన రాజు, ముసుకుల నరేష్ రెడ్డి, కుమారస్వామి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు







నవతెలంగాణ-దామెర

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరిం చు కొని ఐసిడిఎస్ దామెర సెక్టార్ ఆధ్వర్యంలో పులుకుర్తిలో తల్లిపాల వారోత్సవాలను 'అమ్మపాలు అమృతం పోతపాలు కలుషితం' అనే ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మహిళాశిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని దామెర సెక్టార్ సూపర్వైజర్ జంగం రాణి అన్నారు. ఈ పిలుపుతో గ్రామ గ్రామాన గర్భిణీ స్త్రీలు బాలింతలను 6 నెలల నుండి 2 ఏళ్ల వయసు గలిగే పిల్లల తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం శిశువు పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు పట్టించే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన పెంచడం తల్లిపాలను నిలువచేసే విధానం పాలిచ్చే విధానం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం శోభారాణి, అంగన్వాడీ టీచర్స్ వాణి, శోభా, సరళ, జయ, ఉదయ కోమల, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

శాయంపేట : బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి నుండి వచ్చే ముర్రుపాలను తాగించడం వల్ల బిడ్డకు కావలసిన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీతారెడ్డి, మంజుల అన్నారు. మండలంలోని మైలారం, ప్రగతి సింగారం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని గ్రామాలలో ప్రధాన వీధులగుండా తల్లిపాలఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని, ఏడు నెలల నుండి రెండేళ్ల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషక ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, సిఏ రమ్య,వివో విశాల, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ కాలనీలో తల్లి పాల వారోత్సవాలు

సుబేదారి : 49వ డివిజన్ రెవెన్యూ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలు, నవజాత శిశువు ఆరోగ్య పరిరక్షణకై అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా హనుమకొండ అర్బన్ పద్మాక్షి సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి హాజరై తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీకి, కిషోర బాలికలకు జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మాలతి, గోవిందుకుమార్, మాలతి, ఏఎన్ఎం సుమలత, ఆశ సల్మాబేగం, ఆయా కవిత, మరియా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలు సేకరణ పక్కగా జరపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇళ్లలలో నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు, సురక్షిత మంచినీటి సరఫరా, అంటు వ్యాధులు నియంత్రణ చర్యలు, వన మహోత్సవం, యానిమల్ బర్త్ కేర్ యూనిట్ అందుబాటులోకి తేవడం తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, వైద్య, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, డిఆర్డీఏ, ఇరిగేషన్, ఎంపిడిఓలు, ఎంపీ వోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. పారిశుధ్య కార్యక్ర మాలు, పర్యవేక్షణకు టీములు ఏర్పాటు చేసి నివేదిక అందచేయాలని ఆదే శించారు.వారం రోజుల్లో వర్మీ తయారు ప్రక్రియ ప్రారంభం కావాలని కుక్కల బెడద నియంత్రణకు యానిమల్ బర్త్ కేర్ యూనిట్ ను అందు బాటులోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కలు నాటే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య పనులు ముమ్మరంచేసి, కమ్యూనిటి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఇండ్లను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు.చెరువుల పరిస్థితిపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకుండా చూడాలని, వంగిన చెట్లు, వంగిన విద్యుత్ స్తంభాలు తొలగించాలన్నారు. వనమహోత్సవం లక్ష్యాల మేర మొక్కలు నాటి, పల్లె ప్రకృతి వనాలను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగాఅత్యవసర వైద్య క్యాంపులు ఏర్పాటు చేయా లన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర రావు, ఇరిగేషన్ అధికారులు, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గులవాగు ప్రాజెక్టు నీటి విడుదల

మాజీ ఎంపీపీ మలహల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు సూచించారు. గురువారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పరిధి అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా బొగ్గులవాగు ప్రాజెక్టు నీటిని ఖరీఫ్ వరి పంటల సాగు కోసం ఇరిగేషన్ అధికారులతో కలిసి తూము ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నీటిని పొదుపుగా, నీటిని ఒడిసిపట్టి వాడుకోవాలన్నారు. ప్రాజెక్టు పరిధిలో ఎడ్లపల్లి, రుద్రారం, శభాష్ నగర్, కొయ్యూర్, కొండంపేట తదితర రెవెన్యూ గ్రామాల్లోని దాదాపు రూ.5,150వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుందని తెలిపారు. ప్రాజెక్టులో ఇప్పటికే 0.4టీఎంసీల నీరు చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈలు రాజేందర్, రామచందర్, నాయకులు జనగామ బాపు, పోచయ్య, యదగిరిరావు, రైతులు పాల్గొన్నారు.

మానవత్వానికి నిలువుటద్దం స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

మతిస్థిమితం లేని వ్యక్తికి కటింగ్, స్నానం చేయించి కొత్త దుస్తులు ఇచ్చి సేవా సంస్థ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పూర్తి వివరాల ప్రకారం కాటారం మండలం లోని అంకుశపూర్ గ్రామపంచాయతీ పరిధిలో దస్తగిరిపల్లిలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓ వ్యక్తి గురించి స్థానికుల సమాచారంతో స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ తెలుసుకున్నారు. అతని సేవా బృందంతో అక్కడికి చేరుకొని, మతిస్థిమితం లేని వ్యక్తికి నాయి బ్రాహ్మణ సంఘ మిత్రులు రాజు,శ్రీకాంత్ సహకారంతో కటింగ్ చేసి స్నానం చేపించి, కొత్త దుస్తులు, భోజనం అందించారు. అనంతరం అతనిని కొందరు వ్యక్తులు గుర్తుపట్టి అతని పేరు రాజేష్, స్వగ్రామం నాగారం అని తెలపడంతో నాగారం మాజీ సర్పంచ్ సంబంధిత విషయం తెలిపి అతనిని ఆటోలో నాగారం గ్రామానికి సురక్షితంగా చేర్చారు. నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు సముద్రాల రాజు, అడ్డూరి శ్రీకాంత్‌ను గ్రామస్తులు, సేవా సంస్థ సభ్యులు శాలువాతో సత్కరించారు. మతిస్థిమితం కోల్పోయి, కుటుంబాల ఆదరణ నోచుకోక యాచకులుగా సంచరిస్తున్న వారిని చేరదీయాలని, మానవత్వంతో ప్రతి ఒక్కరు స్పందించాలని సంస్థ సభ్యులు పిలుపునిచ్చారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

మహిళా సాధికారత జిల్లా ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్ అనూష



నవతెలంగాణ-చిట్యాల

నేటి సమాజంలో ఆడపిల్లలు చట్టాలపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని మహిళ సాధికారత జిల్లా ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్ అనూష అన్నారు. గురువారం జిల్లా సంక్షేమ అధికారిని చెన్నయ్య ఆదేశానుసారం చిట్యాల మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మిషన్ శక్తి పథకంలో భాగంగా 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో బాలికలకు మిషన్ శక్తి మహిళ సాధికారత కేంద్ర సిబ్బంది అనూష, మమత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ పిల్లలకు బేటీ బచావో -బేటీ పడావో పథకం ముఖ్య ఉద్దేశం, ఆడపిల్లల విద్య, పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. సేఫ్ టచ్- అన్ సేఫ్ టచ్, ఆరోగ్య సమస్యలు, బాల్య వివాహాల నిర్మూలనా చట్టం తదితర వాటిపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు పెట్టకూడదని అన్నారు. ఫోటోలు పెడితే సైబర్ నేరగాళ్లు ఫోటో తీసుకొని మార్ఫింగ్ చేస్తారని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆపద సమయంలో హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 181, 100, 1930 ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది మమత, స్పెషల్ ఆఫీసర్ సుమలత, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

కోట కాలువ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని కోటకాలువ పనులను గురువారం ప్రారంభించారు. కాలువ శుభ్రంగా లేకపోవడంతో ఆయకట్టు రైతులకు నీరు అందకపోవడంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఈ పనులు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి చోటే మియా, నాయకులు కట్కూరి శ్రీనివాస్. దుగ్యాల నారాయణరావు తెలిపారు. రైతుల వరి నాట్లు ముమ్మ రంగ సాగుతున్నాయని అన్నారు. దీంతో రైతులు నీరు అందడం లేదని ఆ యకట్టు రైతులు చెప్పడంతో ఎమ్మెల్యే స్పందించి పనులను మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో ముందస్తుగా ఈ పనులు చేస్తున్నట్లుతెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం ను గురు వారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి మైలారం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేపించుకున్నారు. సుమారుగా 40 మంది వరకు కంటి పొరలు వచ్చాయని, వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని లయన్స్ క్లబ్ సెక్రటరీ గుంటోజు వెంకట్ నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామ కారోబార్ రంజిత్, ఆర్ఎంపీ జిల్లా కోశాధికారి రమేష్ శ్రీధర్, నగేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర విజయవంతం చేయాలి

నేడు ఉదయం 7గంటలకు 8వ ఇంక్లైన్ బావి వద్ద గేట్ మీటింగ్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే అప్పగించాలని, సింగరేణి పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని, శ్రావణపెల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణి అప్పగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 29న బెల్లంపల్లిలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ప్రారంభం అయిందన్నారు. ఈ బస్సు యాత్రను పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించారని, ఈ బస్సు యాత్రలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్, పార్టీ రాష్ట్ర నాయకులు ఆశయ పాల్గొంటున్నారని తెలిపారు. సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ఆగస్టు 1న రాత్రి భూపాలపల్లికి చేరుకొని బస చేస్తుందని తెలిపారు. నేడు ఉదయం 7 గంటలకు 8వ ఇంక్లైన్ బావి వద్ద గేట్ మీటింగ్ లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతారని అనంతరం భూపాలపల్లి పట్టణంలోని పలు కాలనీలలో బస్సు యాత్ర పర్యటిస్తుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు 5వ ఇంక్లైన్ బావి పర్యటన అనంతరం సాయంత్రము4 గంటలకు హనుమాన్ గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ కార్నర్ మీటింగ్ లో నాయకులు మాట్లాడతారని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. కావున సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, మేధావులు, యువకులు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.




గన్ని సంచుల లెక్కల్లో తేడా ?

- పీఏసీఎస్ నిర్వాహకుల తీరు
- రూ.40 లక్షల సొసైటీ కమీషన్ నిలిపివేత
- ఆందోళనలో సొసైటీ రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎప్పుడు వివాదంలో మొదటిస్థానంలో ఉండే తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ మరో వివాదానికి తెర లేపింది. 2022లో కొనుగోలు కేంద్రాల ద్వారా సొసైటీ రావాల్సిన కమీషన్ సొమ్ము నిర్వాహకుల గన్ని సంచులు లెక్కల్లో చేసిన తప్పిదాలతో ప్రభుత్వం పెండింగ్ లో పెట్టి నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులను ప్రభుత్వమే పౌర సరఫరాలశాఖ నుంచి సరఫరా చేస్తుంది. అయితే మండలంలో 11 పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులను తాడిచర్ల సొసైటీ నుంచి పంపిణీ జరుగుతుంది. కానీ, ధాన్యం కొనుగోళ్లు ముగిసిన తర్వాత మిగిలిన గన్నీ బ్యాగులను తిరిగి సొసైటీకి అప్పగించాల్సిన నిర్వాహకులే నిర్లక్ష్యంగా ఎక్కడి గని సంచులు అక్కడే



వదిలేయడం వారి వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. సొసైటీకి భారీ లోటు వల్ల నష్టం జరిగి నట్లు మంగళవారం నిర్వహించిన ఎంసీ మీటింగ్లో బహిర్గతమైంది. 2016నుంచి 2023వరకు 7ఏళ్లగా నిర్వహించిన ధాన్యం కొనుగోళ్ల సీజన్లో సొసైటీకి గన్నీ సంచుల లోటుకు రూ.40లక్షలు బాకీ తేలినట్లు తెలిసింది. ఆదేవిధంగా 2022 ఖరీఫ్ సీజన్ నుంచి సొసైటీకి రావాల్సిన కమిషన్ ను ప్రభుత్వం పెండింగ్లో పెట్టేసింది. గన్నీ సంచుల లోటు భర్తీ చేయడానికి సొసైటీకి రావాల్సిన కమిషన్ నుంచే కోత విధించి నట్లు జిల్లా అధికారుల నుంచి తాడిచర్ల సొసైటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ధాన్యం కొనుగోలు ఒక్క సంవత్సరానికి రెండు సీజన్లకు సొసైటీకి వచ్చే కమిషన్ లాభం దాదాపుగా రూ.30లక్షలు. ఇలా 2సంవత్సరాలుగా కమిషన్ చెల్లింపును ప్రభుత్వం పెండింగ్ లిస్టులో ఉంచింది.

అంతర్గతంగా అక్రమాలు ?

అ యితే పీఏసీఎస్‌లో తరచుగా ఏదో ఒకటి రైతుల సొ మ్ము స్వాహ లేదా సొసైటీకీ లోటు బడ్జెట్ చూపిస్తూ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది కుమ్మక్కవడంతో సొసైటీలో అంతర్గతంగా అక్రమాలు జరుగుతున్నా యనే విమర్శలు గుప్పుమంటున్నాయి. సింగిల్ విం డో సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేస్తున్న విలువైన గన్నీ బ్యాగులు దుర్వినియోగం కాకుండా ధాన్యం కొనుగోలు ముగియగానే మిగిలిన గన్నీ బ్యాగులను తిరిగి అప్పగించాల్సి ఉండగా ఆ లెక్కలు అడిగే వారు లేరు. ప్రభుత్వ సొమ్ముతో మాకేంటి అనే కోణంతో అధిక ఖర్చుల లెక్కలు రాసుకుని నిర్వా హకులు స్వాహకు పాల్పడే ప్రయత్నం చేయగా ఎంసీ మీటింగ్లో అది బెడిసి కొట్టింది. కానీ మిస్ అయిన గన్నీ సంచుల లెక్కల్లో తేడాతో సొసైటీ నిర్వాహకుల నిర్లక్ష్యానికి ప్రభుత్వానికి చెల్లించే కమిషన్ సొమ్ము రూ.40లక్షల భారీ మూల్యంతో సొసైటీ అభివద్ధికి అడ్డంకిగా మారింది. ఈ అక్ర మాలకు కారకులైన వారిని విధుల నుంచి తొలగించి సొసైటీ అభివృద్ధికి, రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- రవాణాశాఖ అధికారి సందాని



నవతెలంగాణ-గణపురం

ప్రమాదాల నివారణకు వాహనదారులు, డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని తెలిపారు. గురువారం భూపాలపల్లి సిఐ నరేష్‌తో కలిసి ఆర్‌టిఓ కార్యాలయంలో రహదారి నియమాలు పాటించుట, ప్రమాదాల నివారణ, వాహన దారులు పాటించాల్సిన నియమ, నిబంధనలపై లారీ ఓనర్ అసోసియేషన్, లారి డ్రైవర్లుతో రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీఓ సంధాని మహ్మమద్ మాట్లాడుతూ... లారీ డ్రైవర్లు, ఓనర్లు రహదారి భద్రతా నియమాలను పాటించాలని అన్నారు. రహదారి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఓవర్ స్పీడ్ , ఓవర్ టేక్ చేయడం, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం నేరమని తెలిపారు. అనుమతి లేని ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేయడం నిషేధమని, అలాంటి సంఘటనల వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి వాహనదారుడు రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. సకాలంలో వాహన పన్నులు చెల్లించాలని, అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, కాకతీయ లారి ఓనర్స్, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- ఎంపీడీఓ భాస్కర్



నవతెలంగాణ-గణపురం

చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం(కోటగుళ్ళు)లో వన మహోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో పూల మొక్కలు నాటాలన్నారు. గుడి బయట చల్లని నీడనిచ్చే మొక్కలు నాటడం వల్ల పర్యటకులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో భారీగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

3న మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి


- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 3 న భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగే మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గ పర్యటనకు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తదితర ముఖ్య నేతలు రానున్నారని అన్నారు. ఉదయం 10గంటలకు గణపురం మండలంలోని గాంధీనగర్ గుట్టల్లో 60 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం భూపాలపల్లిలోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన డ్రగ్స్ స్టోరేజ్ రూమ్, డాక్టర్స్ క్యాంటీన్‌ను మంత్రులు ప్రారంభించి, హెల్త్ రివ్యూలో పాల్గొంటారని అన్నారు. అనంతరం కలెక్టరేట్ హాల్ లో అన్ని శాఖల అధికారులతో నిర్వహించే జిల్లాస్థాయి రివ్యూ మీటింగ్‌లో పాల్గొననున్నారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

ఈ నెల 3వ తేదీన రాష్ట్ర మంత్రులు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం గణపురం మండలం, మైలారం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు, తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేజి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆర్అండ్‌బి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మైదానాన్ని పరిశుభ్రం చేసి వాటర్ ప్రూఫ్ టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. మంచినీరు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎలాంటి అంతరాయం రాకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, ఆర్డీఓ మంగిలాల్, ఎంపీడీఓ భాస్కర్ పాల్గొన్నారు.

శ్రీనారాయణ హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ లో స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ గురువారం నిర్వహించారు. దీనిని కన్సల్టెన్సీ సర్వీస్ నిర్వహించింది. టాటా బిల్డింగ్ ఇండియా ప్రతినిధి దేవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది దీనికి డైరెక్టర్ ఎన్.రవి, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ పాల్గొన్నారు ఇందులో గెలుపొందిన పూజిత, యోగశ్రీ, సాయి రామ్, రిచిత, సాయి సహస్ర, వైష్ణవిలకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం



నవతెలంగాణ-భూపాలపల్లి

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వందపడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్‌తో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, డాక్టర్లు, స్టాఫ్ నర్స్‌లకు తల్లిపాల పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించి బిడ్డలకు ముర్రు పాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగనిరోధక పెరుగుతుందని అన్నారు. ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, పీఓఎం హెచ్ఎన్ డాక్టర్ శ్రీదేవి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమైనవని సీడీపీఓ అవంతి అన్నారు గురువారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ అవంతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణి అయినప్పటి నుండి సమతల ఆహారం తీసుకుంటూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. చిన్నారులకు ముర్రుపాలను పట్టిస్తే అంటువ్యాధుల నుండి కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం గ్రామంలో వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. సూపర్వైజర్ జయప్రద అంగన్‌వాడీ టీచర్స్, ఏఎన్ఎం లహరి, ఆశ వర్కర్స్ సుజాత, సుభద్ర, కరుణ, మంగ, ఉమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ : మహాదేవపూర్ సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు బుధవారం సూరారంలో సూపర్వైజర్ రమాదేవి తల్లిపాల వారోత్సవాలపై అంగన్‌వాడీ టీచర్ల సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని తద్వారా బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు శోభ, సంతోషి, చంద్రిక అంగన్‌వాడీ ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చిరస్మరణీయం : మాసు రమేష్

నవతెలంగాణ-చిట్యాల

కొన్నేండ్లుగా చేస్తున్న పోరాటాల ఫలితంగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు చిరస్మరణీయం అని బీఆర్ఎస్ టౌన్ యూత్ అధ్యక్షుడు మాసు రమేష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. దళిత జాతిలో రిజర్వేషన్ అనుకులించక ఎన్నో ఇబ్బందులు ఎదురుకొంటూ యు వత ఉద్యోగాలలో, అన్ని రంగాలలో విఫలం అవుతున్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించి ఎస్సి, ఎస్టీ వర్గీకరణ కు సహకరించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సం దర్భంగా సుప్రీం కోర్టులో సంచలన తీర్పుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతీ రైతుకు రుణమాఫీకి చర్యలు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతు రుణమాఫీ లో భాగంగా మొదటి విడత లక్ష రూపాయలు, రెండో విడత లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు చేరడంతో పాటు రుణమాఫీ ఫలాలు ప్రతి రైతుకు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ గురువారం తెలిపారు. జిల్లాలో రుణమాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ను 7569186567 సైతం ఏర్పాటు చేసామన్నారు. అలాగే రుణమాఫీ పై రైతుల సందేహాలను ఎప్పటికప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అధికారులు నివృత్తి పరుస్తూ, ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ రుణ మాఫీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలుతో వడ్డీ కలిపి 2 లక్షల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందన్నారు. రైతు కుటుంబం తీసుకున్న రుణంలో రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉంటే ఆ కుటుంబంలోని మహిళ పేరుపై తీసుకున్న రుణం రుణమాఫీ నిబంధనల మేరకు ముందుగా మాఫీఅవుతాయన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో కొందరికి రుణమాఫీ కాకపోవడానికి అధికారులు పలు కారణాలను గుర్తించగా అందులో టు బి ప్రాసెస్ డ్, ఇన్వాలిడ్ ఆధార్, నో డేటా ఫౌండ్, ఆధార్ పేరు బ్యాంకులో ఖాతా పేరు వేరుగా ఉండటం, కుటుంబ సభ్యుల నిర్ధారణ, బ్యాంకులో సాంకేతికపరంగా సమస్యలు, రైతు మరణించి ఉంటే, ఆధార్ నెంబర్ తప్పుగా ఉండటం, సగమే రుణమాఫీ కావడం, పట్టా పాస్‌బుక్కు లేనివారు వంటి పలుకారణాల చే కొందరికి రుణమాఫీ ఆగిపోవడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ పొందని వారు తమ ఆధార్‌జిరాక్స్, లోన్‌అకౌంట్ పాస్‌బుక్ ,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులతో సంబంధిత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులకు దరఖాస్తు అందించాలి.

రేషన్ కార్డు లేనివారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందన్నారు. మీకు రేషన్ కార్డు లేనిచో వారి వద్దకు అధికారులం వచ్చి గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ ద్వారా కుటుంబ నిర్ధారణ చేశాక రుణమాఫీ అవుతుంది. ఈ ప్రాసెస్ మొత్తం కొద్ది సమయం పడుతుంది. మీ గ్రామానికి వచ్చే ముందు ప్రతి ఒక్కరికి ఇన్ఫర్మేషన్ ఇస్తాం. ప్రస్తుతం ఆధార్ కార్డులో, తీసుకున్న రుణ ఖాతాలో పేరులో తేడా వస్తే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించి సరి చేయించుకోవాలన్నారు. ఒక ఆధార్ నెంబరు పలు రుణ ఖాతాలలో నమోదు అయిన వారు బ్యాంక్ అధికారులను సంప్రదించి ఆధార్ కార్డును సవరించుకొని సంబంధిత దరఖాస్తును ఏఈఓ, మండల వ్యవసాయ అధికారులకు ఇవ్వవలసిందిగా సూచించారు.

ఏ ఉద్యోగికైనా విరమణ తప్పదు



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఉద్యోగిగా పని చేసే ఏ ఒక్కరికైనా విరమణ తప్పదని ఎన్పీడీసీఎల్ సీజీ ఎం డైరెక్టర్ సదర్‌లాల్ అన్నారు. డివిజన్ కేంద్రంలో విద్యుత్తు కేంద్రంలో ఎన్పీ డీసీఎల్ ఏడీఈగా బాధ్యతలు విధులు నిర్వర్తించి గడ్డం సత్యనారాయణ ఉద్యోగ విరమణ పొందగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సదర్ లాల్ మాట్లాడుతూ ఉద్యోగిగా ఏశాఖలో పనిచేసినా నిజాయితీగా పనిచేసిన తగు గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం సత్యనారాయణ, విజయలక్ష్మీ దంపతులను సిబ్బంది శాలువాతో, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వేణుమాధవ్, డీఈ హుస్సేన్ నాయక్, ఏడీఈ వంశీక్రిష్ణ, ఏఈలు పులి చంద్రమోహన్, రమేష్, భువనేశ్వరి, నాగలక్ష్మి, విశ్వసాహితి, ఏఓ లీల, నీలం ఐలేశ్, శ్రీధర్, అన్వర్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూమి తమ పేరిట పట్టా ఉన్నప్పటికీ ప్రలోభపెట్టి భయాందోళనలకు గురిచేస్తు న్నారని, భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన గౌలికర్ హంసబాయి కోరారు. గురువారం గ్రామంలో 312/ఈ సర్వే నంబర్‌లోని ఎకరా 10గుంటల భూమి తమదని అధికారులు తమకు న్యాయం చేయాలని వినూత్నరీతిలో టెంటు వేసి నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన రాజకీయ నాయకుల ప్రోద్భలంతో, కొందరు వ్యక్తులు ప్రతీసారి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈకార్యక్రమంలో గౌలికర్ రాజు, రామక్రిష్ణ, వెంకటమల్లు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి యువకుల చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన బాణాల ప్రశాంత్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవలే మతి చేయడంతో గురువారం స్థానిక యు వకులు పడమటింటి భాస్కర్ ఆధ్వ ర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయా న్ని అందించారు. యువకుల ఆర్థిక చేయూత పట్ల గ్రామానికి చెందిన పలు వురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పడమటింటి సత్యం, కాకర్ల సురే ష్, వేల్పుల సామన్న, కాకర్ల శ్రీకాంత్, నోముల శ్రీను, పి.కుమార్, కె.సతీష్, పి.మహేష్, కె.కర్ణాకర్, పి.శ్రీకాంత్, ఇ.దిలీప్, జి.పప్పి, జి.గణేష్, పి.ప్రశాంత్, కె.మోహన్ బాబు, జి.ప్రవీణ్, జి.సాయికుమార్, జి.సందీప్‌లు పాల్గొన్నారు..

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని కొండాపూర్ కు చెందిన ఇట్టబోయిన రవి మరణించగా గురువారం గ్రామ ముఖ్య నాయకులు నిరుపేద బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోడెం రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి మారబోయిన ఐలమ్మ ఎల్లయ్య నాయకులు రాజు, కొండ తిరుపతి, రాజయ్య, రాజేందర్, గణేష్, గాలి ప్రవీణ్‌పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తల్లిపాల వారోత్సవాల్లో భా గంగా డివిజన్ కేంద్రంలో ఆరవ అంగన్వాడీ కేంద్రం టీచర్ ముని గెల రాణి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా గర్భి ణీలు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిపాలు శిశువుకు అమృతతుల్యమని అన్నారు. నవజాత శిశువుల సరైన అభివద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేమని అన్నారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ప్రతీ ఏటా ప్రభుత్వం ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్స వాలు నిర్వహిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీడి పుష్పలీల, గోనెల చం ద్రు, దారం కుమార్, గట్టమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్



నవతెలంగాణ-జనగామ

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పింకేశ్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం వనమహోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని మున్సిపల్ పరిధి 2వ వార్డులో ఉన్న బతుకమ్మ కుంటను సందర్శించి మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమునతో కలసి అదనపు కలెక్టర్ మొక్కనునాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రానికి బతుకమ్మ కుంట తలమానికంగా నిలుస్తున్నదని, చక్కని వాతావరణం ఉండడంతో పర్యాటకులు, ప్రజలుతమ కుటుంబసభ్యులతో సందర్శిస్తూ ఉంటారన్నారు. రంగురంగుల పూల మొక్కలను కూడా విరివిగా నాటి పార్క్‌ను తీర్చి దిద్దాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం





- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు**

నవతెలంగాణ-దేవరుప్పుల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విప్లవ వీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. మండలంలోని నీర్మాల గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతిని పురస్కరించుకొని మండల సీపీఐ(ఎం) పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో వాడ వాడ డప్పుచప్పుల్లతో కమ్యూనిస్టులు ఎర్రజెండాలతో నీర్మాల గ్రామం ఎరుపెక్కింది. అనంతరం కృష్ణమూర్తి స్మారక స్తూపానికి పూల మాలలు వేసి పార్టీ కార్యకర్తలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు. సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు పయ్యావుల బిక్షపతి అధ్యక్షత వహించగా వెంకట్రాములు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలన భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కృష్ణమూర్తి మహోన్నతమైన పాత్రపోషించారని కొనియాడారు. ఆనాటి దొరల ఆగడాలకు వ్యతిరేకంగా దళాలకునాయకత్వం వహించి దొరల గడిలపై తిరుగుబాటు చేసిన వీరుడు అన్నారు. బాంచన్ కాల్మొక్త అన్న మట్టి మనుషులను చైతన్యం చేసి వారిచేత బందుకులు పట్టించిన ధీరుడు అన్నారు. భూస్వామ్య గుండాల దౌర్జన్యాలను రజాకార్ ముకాల ఆగడాలను అంతమొందించి, ఈ ప్రాంతంలో మూడు వేల గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించారని తను మరణించేంతవరకు పీడిత ప్రజల కోసం కష్టజీవుల రాజ్యం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించారని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులుగా పని చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదే అని అన్నారు.

గత ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని కాలం వెల్లబుచ్చారు. ఈ ప్రభుత్వమైన పేద ప్రజలకు న్యాయం చేయాలని, ఎర్ర జెండా అంటే పాలకులకు భయం, పేదలకు భరోసా అని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని అన్నారు. అచరరణకు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తున్నారు. కష్ణమూర్తి నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు ఎర్ర జెండాతోనే సాధ్యమని పిలుపునిచ్చారు.

అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ పిడిత ప్రజలకు కాసం కష్ణమూర్తి స్ఫూర్తితో ఎర్ర జెండా తోడుంటుదన్నారు. ఎర్రజెండాలతో పని లేదనే పార్టీలు కనుమరుగైనాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బోగ్గు గనుల ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకమని , రాష్ట్రంలో ఆధికారంలో వచ్చిన కాంగ్రెస్ ఇన్ని రోజులైనా పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలని, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మరిచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ ,నాయకులు పల్లా కష్టారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు చుంచు యుగేందర్, బూడిద గోపి, జోగు ప్రకాష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు తుటి దేవదనం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గోసంగి శంకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాసర్ల మాధవరెడ్డి, ఇంటి యాదిరెడ్డి, గడ్డం యాదగిరి, గోడిశాల రాములు, అంజనేయులు, వెంకట్‌రెడ్డి అంజయ్య, సింగారపు అయోధ్య, గొడిశాల రాములు, అనుబంధ సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాగుపై వంతెనలను నిర్మించాలని సీపీఎం పాదయాత్ర





- **సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

నవతెలంగాణ-జనగామ

జనగామ మండలంలోని గానుగు పహాడ్, వడ్లకొండ గ్రామాల వద్ద వాగుపై బ్రిడ్జిలను నిర్మించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు కదం తొక్కారు. సీపీఐ(ఎం) జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు గురువారం బ్రిడ్జిల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ గానుగుపహాడ్ చౌరస్తా నుండికలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పాదయాత్రను సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బోడ నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కనకారెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. జనగామ నుంచి హుస్నాబాద్ వెళ్లే రహదారి గానుగుపహాడ్ సమీపంలో ఉన్న బ్రిడ్జినిర్మాణం అసంపూర్తిగా వదిలేశారన్నారు. దీంతో హుస్నాబాద్‌కు వెళ్లే ప్రయాణికులతో పాటు జనగామ మండలంలోని పలు గ్రామాలతో పాటు తరిగొప్పుల, నరిమేట మండలాల ప్రజలకు తీర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అలాగే జనగామ కు వెళ్లే చిటకోడూరు రిజర్వాయర్ వంతెనలు రావడంతో చిటకోడూర్ బ్రిడ్జి వాగు పొంగిపొర్లిపోయిన సమయంలో ప్రయాణికులు ఎటు వెళ్లలేకపోతున్నారని తెలిపారు. తక్షణమే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు.

మరిగడి నుంచి గానుగుపాడు హుస్నాబాద్ వెళ్లే దారిలో బీటిరోడ్డు నిర్మాణం చేయాలని, ప్రయాణికుల రద్దీ ఉంటుందన్నారు. వడ్లకొండ దగ్గర ఉన్న కల్వర్టు భారీవర్షాలు కురిస్తే రాకపోకలు ఇబ్బంది కలుగుతున్నాయని గతంలో వాహనాలు కొట్టుకపోయాయని అయినా అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన పనులు అసంతృప్తిగా నిలిచిపోయాయని వారు చేసిన తప్పుదాయాల వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు తన ఇష్టానుసారంగా నాణ్యత లోపంతో నిర్మిస్తున్న బ్రిడ్జిలు కుంగిపోతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ప్రారంభంలోనే ఆగిపోయిన పనులను ప్రారంభించాలన్నారు.తక్షణం ఆగిపోయిన నిర్మాణ పనులు ప్రారంభించే ప్రయాణికులకు న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉదత్వం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు పోతుకునూరి ఉపేందర్, బూడిద గోపి, జోగు ప్రకాష్, రామావత్ మీట్యా నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు దడిగ సందీప్, ధర్మబిక్షం, మండల కమిటీ సభ్యులు, కన్నబోయిన బాలరాజ్, బండి రాజుల శ్రీరాములు, కూరాకుల శీను, గుండెలి రాజు, బోడ రాములు, కాసాజగన్, దుర్గాప్రసాద్, ఔెట్టి గట్టయ్య, బండి చందర్, గుర్రం మల్లయ్య, కళ్యాణ లింగం, కళ్యాణి, ప్రశాంత్, సురేష్‌లు పాల్గొన్నారు

లక్కీడీప్ ద్వారా విజేతల ఎంపిక



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం లక్కీడీప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేసినట్లు డిపో మేనేజర్ స్వాతి తెలిపారు. డిపో నడిపిన డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల నుండి జనగామకు చెందిన సిహెచ్.వసంత, ఉప్పల్‌కు చెందిన బి.పూజ, హనుమకొండకు చెందిన ఎం.సౌజన్య అనే ముగ్గురిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు హుస్సేన్, అజయ్, ఆఫీస్ సూపర్నెంట్ వై.యాదామణి రావు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్టు



నవతెలంగాణ-బచ్చన్నపేట

గంజాయి విక్రయిస్తున్న ఓ యువకుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించినట్లు చేర్యాల ఎస్ఐ. దామోదర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్నపేటకు చెందిన కొల్లూరి సంజీవ్ కుమార్ అనే వ్యక్తి చేర్యాల, బచ్చన్నపేట మండలాల పరిధిలో గంజాయి విక్రయిస్తుండడంతో సంజీవ్ కుమార్ ను అదుపులోకి తీసుకుని తనపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రధాన చౌ రస్తాలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను జనగామ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి ఆధ్వర్యంలో దగ్ధం చేసి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో జరిగిన సబితా ఇంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొడకండ్ల : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితరెడ్డి పై బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జి ధరించి అయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ మాజీ మార్కెట్ చైర్మన్ రాము రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు, రాజిరెడ్డి ప్రేమ్ కుమార్ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో బక్క చింతల్ కు చెందిన పెరిమెల్లి మహేష్ (బబ్లు) (21) గురువారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా-కార్యదర్శి దామెర నాగరాజు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరి తోపాటు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ కొయ్యడ రామలింగం, దామెర నవీన్, నర్సింగ కిరణ్ , ఎడ్ల ఉమేష్, చంద్రయ్య, ఆంజనేయులు, ఎల్లయ్య, జెగ్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌లు అందజేత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థి, ప్రస్తుత బయ్యారం ఎస్సై కోగిల తిరుపతి గురువారం పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రమశిక్షణతో కూడా నాణ్యమైన విద్య అందుతుందని, నిరుపేద విద్యార్థులకు తన వంతు సహకారం అందించడానికి టై, బెల్టులు, బ్యాడ్జీలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కుమారస్వామి, రఘోత్తంరెడ్డి, సంపత్, సంతు, ఎస్సై తిరుపతిని అభినందించారు.

నేడు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

లింగాలఘనపురం : మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి గురువారం తెలిపారు. ఈసందర్భంగా ప్రజ్ఞా వికాస్ ద్వారా జిల్లాస్థాయి వ్యాసరచన , చిత్ర లేఖన పోటీలకు ఆసక్తి కలిగిన వారు హాజరుకావాలని కోరారు.

రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ చేయాలని ధర్నా



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, చిల్పూర్ సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, సీపీఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు మొదటి, రెండో విడత రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికీ ఇండియన్ బ్యాంకు పరిధి రైతులకు మాత్రం రుణమాఫీ అమలు కాలేదని కాలేదని వాపోయారు. ఇండియన్ బ్యాంక్ అధికారుల తప్పిదాల వల్ల వందలాది మంది రైతులు టెక్నికల్ సమస్య మూలంగా రుణమాఫీ కాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. కేవలం 20శాతం మంది రైతులకు మాత్రమే రైతు రుణమాఫీ అమలు జరిగిందని అన్నారు. ప్రభుత్వ సంబధిత బ్యాంకు అధికారులు ఈ బ్యాంకు పరిధిలోని రైతుల పంటరుణాలను మాఫీ అయ్యేలా చూసి, తిరిగి కొత్తగా రైతులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తూ రైతు చనిపోతే తీసుకున్న రుణాన్ని మొత్తంగా మాఫీచేయాలన్నారు.

బ్యాంకు పరిధిలోని 8 గ్రామాల్లోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో రైతు సంఘంగా రైతులందరిని ఏకంచేసి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆవుల ప్రభాకర్, శివరాత్రి సాలయ్య, ఆవుల లింగయ్య, కాసాని లింగయ్య, సాదం రామరాజు, సుంక బుచ్చయ్య, శివరాత్రి వెంకటయ్య, కస్తూరి కొమురయ్య, జంగం కట్టయ్య, కట్ట రాజు, వల్లెపు వెంకన్న, మాచర్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమరుల పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేస్తాం : సీపీఎం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చుఅమరవీరుల పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలను ఉదతం చేస్తామని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ సభ్యులు, బచ్చన్నపేట మండల ఇంచార్జీ సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభ భూపోరాట కన్వీనర్ పర్వతం నర్సింహులు అధ్యక్షతన జరిగింది. కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సుంచు విజేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నాటి భూస్వామ్య నిజాం రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించేలా ప్రజల్లో విప్లవాగ్ని రగిలించి ప్రజలను ఐక్యం చేసి పోరాటం నడిపిన విప్లవ వీరుడు కాచం కష్ణమూర్తి అన్నారు. పీడిత తాడిత ప్రజలను ఐక్యం చేసి తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో సముచిత పాత్రను వహించిన గొప్ప మహానుభావుడు కష్ణమూర్తి అన్నారు. ఆనాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఈనాడు సీపీఐ (ఎం) పార్టీ వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామగల అశోక్ తాడూరి వెంకటవ్వ, ఎల్లయ్య, రాజవ్వ, ఐలయ్య, మనోహర్, బాలరాజు, కరుణాకర్, ఈదమ్మ, మమత, నవనిత, లక్ష్మి, సంపూర్ణ, నరసింహ స్వామి పాల్గొన్నారు.

కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం పోరాడాలి

తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని భూమి పంచాలి-కూలి పెంచాలని సాగిన పోరులో అగ్రభాగాన నిలిచిన కాచం కష్ణమూర్తి ఆశయ సాధన కోసం పోరాటాలు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఇంజ ఎల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద కాచం కష్ణమూర్తి 18 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నవతెలంగాణ
5
మహబూబాబాద్
శుక్రవారం ఆగస్టు 02, 2024
www.navatelangana.com

హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు



నవతెలంగాణ-మరిపెడ

వలస కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలను నిలదీయాలని అన్ని కార్మిక సంఘాల కలిసి ఐక్య పోరాటాలకోసం ఉద్యమించాలని, బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పిలుపునిచ్చారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక అమనాయక్‌తండాలో జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వలస కార్మికుల విస్తృతస్థాయి సమావేశంలో కోటం రాజు పాల్గొని మాట్లాడారు. 1979లో వలస కార్మికుల చట్టం ఏర్పడిందని, ఇది కార్మికులకు తెలియనియకుండా ప్రభుత్వాలు ఉన్న హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల కష్టార్జితంతో ప్రభుత్వాలకు రూ.లక్ష 25 వేల కోట్ల ఆదాయం వస్తోందని, అందులో రూ.87వేల కోట్లు ఖర్చు చేసినట్టు తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు. దేశంలో కార్మికుల సంఖ్య తేల్చాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని అన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి పూనుకుందన్నారు. వెల్ఫేర్ బోర్డు నిధుల్ని ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని అన్నారు. రాబోయే కాలంలో కార్మికులంతా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. లేబర్ ఆఫీస్ కార్యాలయంలో అర్హులైన కార్మికులకు సంక్షేమ నిధి సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ప్రమాద బీమా, గర్భిణీలకు రావాల్సిన రూ.30వేలు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వలస కార్మిక సంఘం నాయకులు బొడ్డు వెంకన్న, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, మండల కార్యదర్శి డి యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మల్సూరు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కామినేని వెంకట్రావు, మండల ఉపాధ్యక్షులు బుష్పాక ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మానుకోట సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో ప్రస్తావించాలని మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళినాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న వినతి పత్రం సమర్పించారు. మహబూబాబాద్ పట్టణంలో కుక్కల, కోతుల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. వీధిలైట్ల ఏర్పాటుతోపాటు నూతన మున్సిపల్ నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ పాల్గొన్నారు.

ఈనెల 14న బోనాల పండగ

మున్సిపల్ చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్



నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 14న బోనాల పండుగ నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి, కమిషనర్ శాంతి కుమార్, స్థానిక పూజారి యాదగిరిచార్యులు సమక్షంలో బోనాల తేదిని నిర్ణయించారు. అన్నారం రోడ్ లోని గోల్కొండ ముత్యాలమ్మ అంబేద్కర్ నగర్‌లోని ముత్యాలమ్మ పండుగకు 14 వరకు ముస్తాబు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు సంగీత రవి, పేర్ల యమునా జంపా, సునీత జై సింగ్, దొంగరి రేవతి శంకర్, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల అనిల్ మాధవి, కో ఆప్షన్ సభ్యులు కుర్ర కవిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఆకుల రవి



నవతెలంగాణ -ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల డిప్యూటీ తహసిల్దార్‌గా ఆకుల రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బయ్యారం నుండి బదిలీపై ఇనుగుర్తి మండలానికి డిప్యూటీ తహసీల్దార్‌గా వచ్చారు. వారికి కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

ఘనంగా ఎంపీ తనయుడు సాయి శంకర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ఎంపి పోరిక బలరాం నాయక్ తనయుడు పోరిక సాయిశంకర్ జన్మదిన వేడుకలను గురు వారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్,కాంగ్రెస్ నాయకులు టి. కృష్ణగౌడ్, షంషాద్ బేగం, సత్యనారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, బి హతిరాం, పాషా, వెంకటేష్, నరసింహారావు, పి బిక్షపతి, పద్మ, శంకర్, చింతల నాగరాజు, బి నాగేశ్వరరావు, బాబురావుతోపాటు తదితరులు ఉన్నారు.



30వ వార్డులో సీసీ రోడ్లు నిర్మించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



మానుకోట పట్టణంలోని 30వ వార్డు గుండ్లకుంట కాలనీ, నందినగర్, దాసరి బజార్లలో రోడ్లు బురదమయంగా మారాయని, సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చీపిరి యాకయ్య డిమాండ్ చేశారు. స్థానిక శాఖ కార్యదర్శులు పూల సురేష్, గాడిపల్లి శ్యామ్ నేతృత్వంలో గురువారం వార్డులో పర్యటించి వారు మాట్లారు. సైడ్ కాలు లేక నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక వార్డు కౌన్సిలర్, ప్రభుత్వాధికారులు స్పందించి సీసీ రోడ్లతోపాటు సైడ్ కాలువలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కుర్ర రవి, బేతమల్ల వెంకటాద్రి, చేరాల రాజేశ్వరీ, పాక నాగభూషణం, మంగి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని ప్రతి తల్లి తన బిడ్డకు పాలు అందించేలా అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఉన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీరాజ్, విద్యాశాఖ, మున్సిపల్ పరిధి మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ కళావతి బాయి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్, మారినేని కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



పెద్దవంగర : తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని ఎంపీడీఓ వేణుమాధవ్, ఏసీడీపీఓ ఇందిరమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. శిశు జననం నుంచి కనీసం ఆరు నెలల పాటు తప్పకుండా తల్లిపాలు తాగించడంతో బిడ్డ జీవితకాలం సరిపడా ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ మధ్యకాలంలో వివిధ కారణాలతో తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తద్వారా చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఎక్స్ రోడ్డు హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు రంజిత్, రవికుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, శోభ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్, అంగన్వాడీ టీచర్లు మంజుల, రేణుక తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఐసీడీఎస్ ఆలేరు సెక్టర్ సూపర్వైజర్ ఉషారాణి తెలిపారు. మండలంలోని నెల్లికుదురు సెక్టార్, రాజుల కొత్తపల్లి సెక్టర్, మేచరాజుపల్లి సెక్టర్ ఆలేరు సెక్టార్ పరిధి ఆలేరు, వావిలాల మేచరాజు పల్లి, నెల్లికుదురు, మునిగల వీడు, లాలు తండా, వివిధ గ్రామాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలను ఆహ్వానించి తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. తోట్ల వెంకటలక్ష్మి, మద్ది విజయ, ఎల్ పద్మ, నల్ల మాస శ్రీలక్ష్మి, కె పద్మ, ఎం పద్మ, టి జ్యోతి, ఏ మాధవి మంజుల, రాజేశ్వరి ,దేవకి ఎల్తూరి సునీత, బి పద్మ , వీరలక్ష్మి, వెంకటమ్మ జమాల్బి, ఆశ వర్కర్లు హేమలత, నీరజ స్కూల్ హెచ్‌ఎం సైదులు పాషా, ఉపాధ్యాయుడు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీకి రూ:10 వేలు విరాళం

- దాతను అభినందించిన ఎంపీడీఓ పి విజయ



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ల ఉకల్లు గ్రామపంచాయతీ పరిధి చిత్తలూరి మల్లయ్య అలియాస్ ఎర్రోళ్ల మల్లయ్య సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధికి తనవంతు సహాయంగా రూ.10వేలు విరాళంగా అందజేశారని ఎంపీడీఓ, ఉకల్ ప్రత్యేక అధికారి పి విజయ తెలిపారు. గురు వారం తాళ్ల ఉకల్ గ్రామాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. సర్పంచుల పాలన పూర్తయిపోయిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన రావడంతో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చిత్తలూరి మల్లయ్య లాంటి దాతలు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి, చిత్తలూరి మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు ఉన్నారు.

కృష్ణమూర్తి స్ఫూర్తితో ఉద్యమించాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు మండ రాజన్న



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ సాయుధ యోధుడు వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమ నేత కాసం కృష్ణమూర్తి స్ఫూర్తితో నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మండా రాజన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కృష్ణమూర్తి 18 వ వర్ధంతిని నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు తెలంగాణ రాచరిక పాలన కొనసాగుతున్న రోజుల్లో కష్టాల కొలిమిలో మండిన అగ్ని రవ్వల సాయుధ పోరాటానికి వేగు చుక్కగా అలుపెరుగని పోరు నడిపిన నేత అని కొనియాడారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి సురేష్, అప్పారావు, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం
- మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కోడి చింతల రాజుకు వినతిపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రాయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. పోడు భూములు, ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంయుక్త మండల కమిటీ సభ్యుడు కామ్రేడ్ బూరుగుల మోష, ధనుంజయ, మోతిలాల్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

'హుస్సేన్‌నాయక్'కు సన్మానం

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బిజెపి మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, నాయకులు అల్లం సాయి కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య కాంతమ్మ,తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

- మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూరు

బీఆర్ఎస్ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా తొర్రూరు బస్టాండ్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసి, ధర్నా నిర్వహించారు. మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, బీఆర్ఎస్ తొర్రూర్ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు నలమస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకుష్, కల్లూరి కళావతి, మాడుగుల పుల్లమ్మ, గూగులోత్ శంకర్, మొగిలి మల్లేష్, జై సింగ్, చకిలేల మనిరాజ్, తుర్పటి రవి , పేర్ల జంపా,రాయిషెట్టి వెంకన్న, స్టేట్ సెక్రెటరీ రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా పోరాడాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు



నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. గురువారం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్నతో కలిసి రాజు పాల్గొని మాట్లాడారు. అసంఘటితరంగా కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం సరైన చిత్తశుద్ధి లేదని తెలిపారు. వారికి సరైన పనిభద్రత లేదని అన్నారు. భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న వీరికి రావాల్సిన పెండింగ్ క్లెయిమ్ సౌకర్యాలు సరిగా అమలు కావడం లేదని తెలిపారు. సంక్షేమ బోర్డు ద్వారా పెయింటింగ్ వర్కర్స్‌కు ఇళ్ల రుణాలు, పిల్లలకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా నూనె శ్రీనివాస్, నీలం సతీష్, ఉపాధ్యక్షులుగా పుచ్చకాయల అనిల్, సహాయ కార్యదర్శిగా వజ్ర కర్ణాకర్, కోశాధికారిగా సిలివేరు సతీష్‌ను ఎన్నుకున్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- రక్షణ ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రసాద్



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తొర్రూరు రక్షణ ఆటో యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి ప్రసాద్ అన్నారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ సెంటర్, కూరగాయల మార్కెట్, బస్టాండ్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల జీవితాలు దుబ్బరంగా మారాయి అన్నారు. ఆటోలను నడుపుతూ కుటుంబాన్ని పోషించుకోవడం, పిల్లల్ని చదివించుకోవడం చాలా కష్టంగా మారిందన్నారు. కావున ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి ఆదుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుండాల వెంకన్న, గారా యాకయ్య, మల్లేశం, వెంకన్న, యాకయ్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా 75వ వన మహోత్సవం

మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

75వ వనమహోత్సవంలో భాగంగా ముమ్మరంగా మొక్కలు నాటుతున్నారు. గురువారం గూడూరు డివిజన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఈత, తాటి చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరి మాట్లాడుతూ.. మానవ మనుగడ కొనసాగాలంటే అడవుల శాతాన్ని పెంచాలన్నారు. గ్రామంలోని ప్రతి పౌరుడు వీధిలో రెండు మొక్కలు నాటి పెంచాలని పిలుపునిచ్చారు. అనవసరంగా చెట్లను నరక కూడదని, వాతావరణం లో కాలుష్యం తగ్గాలంటే మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం ఇనుగుర్తి (సొసైటీ) అధ్యక్షుడు ఉమ్మగాని మల్లయ్య, కల్లుగీత కార్మికుల సంఘం మండల ఉపాధ్యక్షుడు గండు నాగన్న, సంఘం నాయకులు కందునూరి ఆగన్న, కందునూరు చిన్న వెంకన్న, సారయ్య, బుర్ర సారయ్య, కూటికంటి వెంకన్న, కోరుకొండ కొమురయ్య, గండు శ్రీను, వేముల బిక్షపతి, పోలీస్ సిబ్బంది బాలకృష్ణ, సుధాకర్, నరేష్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై దృష్టి సారించాలి



నవతెలంగాణ-గార్ల

ప్రస్తుత వర్షాకాల సీజనల్‌లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య, శానిటేషన్‌లపై దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను డీఎల్‌పీఓ డి కనకదుర్గ ఆదేశించారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జి కిషన్ నాయక్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం డిఎల్‌పివో కనకదుర్గ మాట్లాడుతూ గ్రామాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైయినేజీ లలో పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. దోమల నివారణకు ఫావగింగ్ వంటి చర్యలు చేపట్టాలని, తాగునీటి ట్యాంక్‌లలో క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీఓ రజని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

ఎస్సై జగదీష్



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. గురువారం మెగా పవర్ యువసేన వ్యవస్థాపకుడు నడిగడ్డ యాదగిరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శివయాద్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొని మాట్లాడారు. నడిగడ్డ యాదగిరి చేపట్టిన సేవా కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవి, ప్రాథమిక పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు యాకన్న, శివయ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, మెగా పవర్ యువసేన గౌరవాధ్యక్షులు పాష, అలసెరి రవిబాబు,జనసేన పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జి వెల్తూరి నగేష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, కుల సంఘ పెద్దలు నడిగడ్డ సంపత్, నడిగడ్డ యాదగిరి వారసుడు శ్రీశాంత్, మెగా పవర్ యువసేన సోదరులు కొండలే ఉమేష్, జక్కుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షలా రైతు భరోసా : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన రైతు భరోసా రైతాంగానికి అందని ద్రాక్ష గానే మిగిలిపోనిందని సీపీఐ(ఎం) పసర గ్రామ కమిటీ కార్యదర్శి నాగరాజు అన్నారు. గురువారం మండలం పస్రా గ్రామంలోని ఆ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ వర్షాకాలం పంటలు ప్రారంభమై రెండు నెలలైనా రైతు భరోసా డబ్బులు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా డబ్బులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘాలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో గ్రామ కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ. పల్లపు రాజు, జుట్టబోయిన రమేష్, రెడ్డి పురుషోత్తంరెడ్డి, బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.



పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

స్పెషల్ ఆఫీసర్ గోవిందరాజన్

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గ్రామాలలో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవింద రాజన్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహ మూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల అధికారుల సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ గోవింద రాజన్ మాట్లాడుతూ గ్రామాలలో నిత్యం పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజు గ్రామాలలో నిత్య స్వచ్ఛత పాటించి ఎవరి పరిసరాలను వారు శుభ్రం చేసుకోవాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ప్రతి గ్రామంలో వందశాతం మొక్కలు నాటాలని, గ్రామాలలో కలుషితం కాకుండా తాగునీటిని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ పసరగొండ రవి, వైద్య అధికారి డాక్టర్ ఆచార్య మండలంలోని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఈ నెల 9న ప్రపంచమంతా జరుపుకునే ఆదివాసి దినోత్సవాన్ని గిరిజనలు ఘనంగా నిర్వహించుకోవాలని ప్రపంచ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. గురువారం మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, వర్షాకాలంలో ప్రబలే విష జ్వరాలు నివారించేందుకు, ములుగు ఏజెన్సీ జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న ఆదివాసులకు కనీస వసతులు కల్పించాలన్నారు. వారు నివాసం ఉంటున్న ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి చిరంజీవి, జజ్జరి దామోదర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు వంకారాములు, కురుసం ప్రవీణ్, కోటే కష్టారావు, తోలం కష్టారావు, కుర్సం శాంత కుమారి పాల్గొన్నారు.



ఎస్సీ కార్పొరేషన్ నిధులతో

ఆర్థికాభివృద్ధి సాధించాలి

ములుగు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎస్సీ సామాజికవర్గం మాల, మాదిగలకు ఉపకులాల వారు ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా ఆర్థిక అభివద్ధి సాధించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ అన్నారు. గురువారం ములుగు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఉన్నతాధికారి ఈడీ తుల రవిని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ మర్యాద పూర్వంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ సామాజికవర్గం మాల, మాదిగలకు, ఉపకులాలవారికి ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా అన్ని కుటుంబాలను ఆర్థికంగా అభివద్ధి పార్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనీల్, మాదారపు రాజు జిల్లా సీనియర్ నాయకులు, పెండ్యాల రామస్వామి సీనియర్ నాయకులు, ఓరుగంటి కష్ణ ములుగు పట్టణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యులపై దుష్ప్రచారాలు మానుకోవాలి

పసర గ్రామీణ వైద్యుల సంఘం

నవ తెలంగాణ-గోవిందరావుపేట


గ్రామీణ వైద్యులపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాలు ఆపాలని దసరా గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో పసర గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం అయింది. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు మాట్లాడుతూ పసర గ్రామంలో కొన్ని సంవత్సరాల నుంచి ప్రథమ చికిత్సను నమ్ముకొని నిరుద్యోగంతో ప్రజలకు సేవలను అందజేస్తూ జీవనం గడుపుతున్నామని, కొందరు గిట్టని వ్యక్తులు మాపై దుష్ప్రచారాలు చేస్తూ తమ జీవనోపాధిపై దెబ్బకొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి,పలగలనకా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్న తమపై అధికారులు వైద్య శాఖ ఉన్నతాధికారులు దయతలచి తమ జీవనోపాధిపై దెబ్బకొట్టొందని పస్రా గ్రామీణ వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పసర గ్రామీణ వైద్యులు బుర్రి శ్యాంబాబు, ఒడీ అజారుద్దీన్, ఫణీంద్రచారి, వెంకటేశ్వరరావు, ఆర్ వెంకన్న, డి నాగరాజు, విజయ్, ఎస్ కుమారస్వామి, పి వెంకన్న, ఎండీ జలీల్ పాల్గొన్నారు.



సీఎం అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అసెంబ్లీలో మహిళల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనగా గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమార స్వామి ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌పార్టీకి, సీఎం రేవం త్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రవీన్‌కుమార్ ధర్నా వద్దకు చేరుకుని బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకుని ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోమండ్ల ఎలేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, సీనియర్ నాయకులు చిలువేరు కుమారస్వామియాదవ్, శ్రీనివాస్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీటీఓ

నవతెలంగాణ-ములుగు

కరీంనగర్ జిల్లా నుంచి ములుగుకు బదిలీపై వచ్చిన నూతన డీటీఓ సయ్యద్ ఖలీద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ను గురువారం మర్యాదపూర్వకంగా ఛాంబర్లో కలిసి పూల బొకెను అందచేశారు. డిటిఓ వెంట ఎస్టిఓ ప్రకాష్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఆడిటర్లు తదితరులు ఉన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగు పర్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ సత్యనారాయణరావు, మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి తెలిపారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం మండలంలోని పర్వతగిరి, ఏనుగల్, కొంకపాక, మూడు కాంప్లెక్స్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెంట్ సర్వే కోసం విద్యార్థులను సంసిద్ధులుగా తయారు చేయాలని కోరారు. మండలంలో ప్రతి విద్యార్థికి చదవడం, రాయడంతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని అందుకు ఉపాధ్యాయులు కషి చేయాలని సూచించారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు వహించగా కొంకపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి రిసోర్స్ పర్సన్లుగా డాక్టర్ ఎం భాస్కర్, ప్రసాద్, కిషోర్, శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పడకేసిన 'ప్రత్యేక' పాలన

- గ్రామ పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- వారానికోసారి కూడా గ్రామాలకు రాని వైనం
- నిధుల కొరతతో పంచాయతీలు విలవిల
- పంచాయతీ కార్యదర్శులపై పని భారం
- గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు
- క్షీణిస్తున్న పారిశుధ్య నిర్వహణ
- అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు





నవతెలంగాణ-వెంకటాపురం

ప్రత్యేకాధి కారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. మండలంలోని గత 2వారాలుగా కురుస్తున్న వర్షాలతో పాటు గోదావరి వరదనీరుతో గ్రామాలు నీటమునిగాయి. గోదావరి వరదనీరు వెళ్లిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టాక పోవడం, ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో డెంగ్యూ, మలేరియా ప్రబలే ప్రామాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాల్లో ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మొక్కుబడిగా పంచాయతీల పాలన

ఈ ఏడాది జనవరి నెలాఖరునాటికి సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో పంచాయతీల పాలనావ్యవహారాలను చూసేందుకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రత్యేకాధికారుల పాలన మొదలై అయిదు నెలలవుతోంది. నిధులు లేమికి తోడు తమకున్న శాఖాపరమైన విధులే కాకుండా గ్రామాల ప్రత్యేక అధికారుల అదనపు బాధ్యతలు అప్పగించడంతో సదరు అధికారులు పల్లెలను పెద్దగా పట్టించుకోవడం లేదు. నామమాత్రంగానే పల్లెల ముఖం చూడడం లేదు. దీంతో పంచాయతీల్లో పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా స్థానికంగా పంచాయతీ కార్యదర్శులపైనే మొత్తం భారం పడుతున్నది. అభివద్ధి పనులు పడకేశాయి. మరమ్మతులు అటకెక్కాయి. ప్రత్యేకాధికారుల పాలనకు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులను సర్పంచులు వాడేసుకున్నారు. ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో ఒక్క పైసా కూడా లేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీంతో పంచాయతీల పాలన మొక్కుబడిగా సాగుతోంది.

పని భారంతో సమస్యలపై ఉదాసీనత వైఖరి

గత ఫిబ్రవరి 2నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. మండలంలో 18 పంచాయతీలు ఉన్నాయి. ఉద్యోగులకు రెండు, మూడు పంచాయితీలు బాధ్యత అప్పగించారు. వారికి ఇప్పటికే పనిభారం అధికంగా ఉండడంతో పంచాయతీల బాధ్యతలను చూడడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. ప్రధానంగా మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖల అధికారులు అయితే తమ మాతశాఖకే పరిమితమవుతున్నారనే ఆరోపణలున్నాయి. సొంత శాఖ విధులతో పాటు ఉన్నతాధి కారులు సమీక్షలు, సమావేశాలకు హాజరుకావడం వంటి బాధ్యతలు కూడా ఉంటాయి. ఇటీవల లోక్‌సభ ఎన్నికలు కూడా జరిగాయి. ఈ విధుల భారం కూడా వారిపైనే పడింది. ప్రత్యేకాధికారులు వారంలో కనీసం రెండు పర్యాయాలైన గ్రామాలు వెళ్లకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలపై అదనపు భారం పడుతున్నది.

గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు

పంచాయతీలను ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో అనేక గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్లు చాలా చోట్ల లీకై నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు, పాడైన బోర్లను బాగు చేయించేవారు కరువయ్యారు. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. నర్సరీల సంరక్షణ సరిగా జరగడం లేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు దాదాపు 14నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నిధులు రెండు నెలలకోసారి మంజూరవుతున్నా సరిపోక పంచాయతీలకు ఇక్కట్లు తప్పడం లేదు. పాలరవర్గం ఉన్న సమయంలో అప్పోసప్పో చేసి గ్రామాల అభివద్ధికి సర్పంచులు పూనుకునే వారు. బిల్లులు మంజూరైనప్పుడు తీసుకునేవారు. ఇప్పుడు పంచాయతీల్లో నిధుల లేమితో ప్రత్యేకా ధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు ప్రత్యేక అధికారుల పాలనలో రాజకీయ జోక్యం మితిమీరిపోయింది. గ్రామాలకు మంజూరైన పనుల్లో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం పెరిగింది. ఆయా పనులకు సంబంధించి ఒత్తిళ్లు తప్పపోవడంతో అధికారులు మిన్నకుండిపోతున్నారు.

నిధులకు కటకట

గ్రామ పంచాయతీలు నిధుల కటకటను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఖాతాల్లో డబ్బులు లేక, అ త్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవు తున్నాయి. పారిశుధ్య కార్మికుల జీతాలు, పైపుల లీకేజీ మరమ్మతు, బోర్ల మరమ్మతు పనులు, పంచా యతీ ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు వాయిదా, గ్రామాల్లో విద్యుత్ దీపాలు, నెలనెలా విద్యుత్ బకాయిలు.. ఇవన్నీ కచ్చితంగా చెల్లించాల్సిందే. నిధుల లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేకాధికారులు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గామ కార్యదర్శులే ఎలాగోలా కార్మికులకు జీతాలు సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో గ్రామ పంచాయతీ రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అప్పు చేసి చెల్లిస్తున్నారు. పంచాయతీల ప్రత్యేకాధికారులు ఖర్చు విషయంలో చేతులెత్తేస్తుండడంతో భారమంతా కార్యదర్శులపైనే పడుతోంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్లమని ప్రత్యేకాధిరులు దాటవేత ధోరణిని అనుసరిస్తున్నారు.

నవజాతి శిశువులకు తల్లిపాలే శ్రేష్టం

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

జక్కలొద్దిలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-వరంగల్

ఖిలా వరంగల్ మండలం జక్కలొద్ది అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లులు, చిన్నారులతో ముచ్చటించారు. 'అమ్మ' పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరిస్తూ నవజాతి శిశువులకు తల్లిపాలే శ్రేష్టమని, బిడ్డ జన్మించిన గంటలోపే తల్లి ముర్రు పాలు పట్టించడం అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. ఇవే బిడ్డకు ఔషధమని. కనీసం ఆరు మాసాల దాకా బిడ్డలకు సమద్ధిగా తాగించాలని, లేదంటే అనేక అనారోగ్య సమస్యలు వేధిస్తాయని కలెక్టర్ తెలిపారు. శిశువులతో పాటు తల్లులు సైతం అనేక వ్యాధులకు గురయ్యే అవకాశ ముంటుందన్నారు. ఈ నెల 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్వాడీ కేంద్రాలలో వేసిన పిక్టోరల్ పెయింటింగ్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈదురి అరుణ, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి పాల్గొన్నారు.



పర్వతగిరి : మహిళా అభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఆగస్టు 1నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను జయప్రదం చేయాలని వర్ధన్నపేట సిడిపిఓ డేబోరా కోరారు. మండలంలోని ఇల్లంద సెక్టార్ పరిధిలోని 4,5 సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అమతం కన్నా విలువైనది అమ్మపాలు అని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రు పాలు అందిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లంద సెక్టార్ సూపర్వైజర్ చంద్రకళ, లలిత, అరుణ, నీరజ, సువర్ణ, మాధవి, మాధవీలత, స్వప్న అంగన్వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలో ఐసిడిసిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఐసిడిసిఎస్ సూపర్వైజర్ రమ, మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ జన్మించిన శిశువుకు మొదటి రెండు రోజులు తల్లి ముర్రి పాలు తాగించడం వలన పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి తల్లి జన్మించిన ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, సిహెచ్ఓ రాజయ్య, హెల్త్ సూపర్‌వైజర్ దామోదర్‌రెడ్డి, ఏఎన్ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పవు

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగరీత్యా బదిలీలు తప్పవు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో వైద్యుడిగా విధులు నిర్వహించిన డాక్టర్ శ్రీనాథ్, వెటర్నరీ అసిస్టెంట్ కష్ణవేణి బదిలీపై వెళ్లాల్సి ఉండగా గురువారం రైతులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వారు పశువులకు, రైతులకు చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం నూతనంగా వచ్చిన పశు వైద్య అధికారి డాక్టర్ వేణుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేడపల్లి పశు వైద్య అధికారి సురేష్, జెవివో మల్లారెడ్డి, కర్ణాకర్, పశుమిత్ర విజయ, గోపాలమిత్ర నరసింహ, ఓఎస్ వంశీ, రైతులు అనిల్, రత్నం, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి సీఐ రాజగోపాల్

నవతెలంగాణ-ఖానాపురం

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని దుగ్గొండి సీఐ రాజగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం అశోక్‌నగర్‌లో గురువారం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు వాడకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశయ సాధనాలపై కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం చట్టాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ రఘుపతి, కళాశాల ప్రిన్సిపల్ మేనక సిబ్బంది పాల్గొన్నారు.



అందరికీ ఆదర్శం ఇల్లంద మహిళలు

మహిళా సంఘాల పని తీరు అభినందనీయం

ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం

సెంట్రల్ సెక్రటేరియట్ అధికార బందం సభ్యులు

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివద్ధి పథకాలను పరిశీలించి అధ్యయనం చేసేందుకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని ఇల్లందకు వచ్చిన సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బందం నాలుగవ రోజు మహిళా సంఘాల సభ్యులతో భేటీ అయ్యారు. మహిళా సంఘాల పనితీరు విధి విధానాలను పుస్తక నిర్వహణ, ఆదాయం-వ్యయాలను అడిగి తెలుసుకుని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పేద మహిళల ఆర్థిక సామాజిక అభివద్ధి కోసం అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా కేంద్ర బందం సభ్యులు మాట్లాడుతూ ఇల్లంద మహిళలు వ్యక్తిగతంగా లక్ష నుంచి రూ.10లక్షల వరకు ప్రభుత్వ రాయితీ రుణాలను వినియోగించుకొని లక్ష అధికారులుగా ఎదగడం అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు విలేజ్ మ్యాప్‌ను చిత్రీకరించారు. మధ్యాహ్నం ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంతో పాటు పోలీస్‌స్టేషన్ సంద ర్శించారు. గ్రామస్తులు, ఉద్యోగులు అందించిన సహకారం మరువలేమని సెంట్రల్ సెక్రటేరియట్ అధికార బందం సభ్యులు నీరజ్ కుమార్, శుభకర్ దీపక్, సునీల్‌కుమార్, అమిత్‌శర్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి, భవాని, ఏపీఎం వేణు, సుధాకర్, సీసీ గోలి కొమురయ్య, టీఏ రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ వీవోల ప్రతినిధులు భాను, స్వప్న, నజీమా, హర్షవర్ధని, మోడెం కవిత, వీవో ఏలు శోభ, రమ్య, స్రవంతి, రమ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



తపాలా పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐపీఓ లావూరి సైదా

నవతెలంగాణ-పర్వతగిరి


తపాలా పొదుపు పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ వరంగల్ నార్త్ సబ్ డివిజన్ (ఐ పీ ఓ) లావూరి సైదా తెలిపారు.మండలం లోని చింత నెక్కొండలో గురువారం రెడ్లవాడ ఎస్ఓ కింద ఉన్న చింతనెక్కొండ లోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ జూలపెల్లి సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్‌లో వివిధ వయసులో వున్న బాలికలు, వృద్ధులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజలకు తపాలా శాఖలో ఉన్న సుకన్య సమద్ధి యోజన, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్,ఇతర పథ కాలు పీఎల్ఐ, ఆర్‌పిఎల్ ఐ,ఆర్‌డి, పథకాల గురించి వివరించారు. ఐపీపీబీ ద్వారా బ్యాంకింగ్ సేవలు, ఆధార సహిత చెల్లింపులు, ప్రమాద బీమా గురించి వివరించారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్సల్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు చారిత్రాత్మకం

నవతెలంగాణ-నర్సంపేట

ఎంఆర్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెపెల్లి బాబు, జిల్లా అధ్యక్షులు మైసి శోభన్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏండ్ల పోరాటానికి ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం కాబోతుందాన్నారు. గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ టీఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు చిలపాక బాబు, మాదాసీ కొమురయ్య, మాదాసీ నవీన్, మాదాసీ భరత్, సతీష్, మందుల శశి, అశోక్ పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎస్సీ వర్గీకరణపై గురువారం ఇచ్చిన తీర్పు ఒక సంచలనమైన తీర్పు అని వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం వివిధ పార్టీల, సంఘాల మాదిగ నాయకులు మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు దుబ్బ యాకయ్య పాల్గొన్నారు.



పర్వతగిరి మండలంలోని కల్లెడలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణపై గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ధర్మయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు కాశిబుగ్గ జంక్షన్ వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ నామిండ్ల క్లెమెంట్ మాట్లాడుతూ గత 30ఏండ్లుగా ఎస్సీల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటం చేసిందన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడిల వర్గీకరణ అమలు చేయవచ్చునని తీర్పు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ తూర్పు ఇంచార్జి వక్కల కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత జోసెఫ్, అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి యువసేన జిల్లా అధ్యక్షుడు కేదాసి ప్రేమ్ కుమార్ నాయకులు ఆనంద్ నాయకులు బరిగల యాకూబ్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు. ఏనుమాములలో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో 14వ డివిజన్ ఏనుమాముల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సొరం అభిలాష్ హర్షం వ్యక్తం చేశారు.

ఆటో కార్మికుల హామీలను అమలు చేయాలి

నవత ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్

ఘనంగా ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో గురువారం నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మికులు ఆటోలతో మహా ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, సొసైటీ చైర్మన్ మారం రాము ప్రారంభించారు. అనంతరం ఓ గార్డెన్స్‌లో నవత ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు మొడెం సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నెక్కొండ తసిల్దారు రాజ్‌కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ హాజరై మాట్లాడారు. ఆటో కార్మికులుక ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలని, ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామన్నారు. ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నెక్కొండ, చంద్రగొండ, పెద్దకొర్పోల్, దీక్షకుంట్ల, అమీనాబాద్, ఏనుగల్లు అడ్డా అధ్యక్షులు, మండల నవత ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

నల్లబెల్లం, పటిక స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌లో గురువారం గుడుంబా తయారీ కోసం తరలిస్తున్న బెల్లాన్ని పర్వతగిరి పోలీసులు పట్టుకున్నారు. ఓ టాటా ఏసీ వాహనంలో తరలిస్తున్న ఒక క్వింటా బెల్లం, 3.5 క్వింటాళ్ల పట్టికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పారి పోయారు. ఈ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై యాదగిరి, నరేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | ఆగస్టు 2, 2024 | www.navatelangana.com

వీర తెలంగాణ సాయుధ పోరాట ధ్రువతార కాచం కృష్ణమూర్తి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

పాలకుర్తి రూరల్ : పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో గురువారం కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18 వ వర్ధంతి సంస్మరణ సభను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో కష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమసత్యం మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ కాచం కష్ణమూర్తి తెలంగాణ సాయిధ పోరాట విప్లవ యోధుడని నాటి భూస్వామ్య నిజాం రజాకారు దౌర్జన్యాలను ఎదిరించేలా ప్రజల్లో విప్లవాగ్ని రగిలించిన ధీరుడు అని కొనియాడారు. ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచిన ధవతార మన కష్ణమూర్తిగారని అన్నారు. మహత్తర తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటంలో సముచిత పాత్రను పోషించారన్నారు. 2006లో అమరుడైన కష్ణమూర్తి నేటి తరానికి వారి జీవితం ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో చెరిపెల్లి కొమురయ్య మండల కార్యదర్శి, కడారి పెద్ద యాకయ్య, శివరాత్రి సోమయ్య, కాసర్ల సోమయ్య, కాసర్ల పద్మ, యాదమ్మ, ఒగ్గు లక్ష్మణ్, మా సంపల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన మాదిగల 30ఏళ్ల పోరాటం : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ముప్పై ఏండ్ల పోరాటం, 60 ఏండ్ల మాదిగ జాతి ఆకాంక్ష నెరవేరిందని సుప్రీంకోర్టు తీర్పు భారత దేశ సామాజిక ముఖచిత్రం మీద సాంఘిక సమానత్వంతో కూడిన నూతన చరిత్రకు నాంది పలికిందని ఇది మందకృష్ణ మాదిగ నాయకత్వమే జాతికి విజయనందించిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఎస్సి వర్గీకరణపై నిర్ణయం మాదిగలకు, ఉప కులాలకు నిజమైన స్వాతంత్ర దినంగా భావిస్తూ మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణ మాదిగకి, ఈ తీర్పు రిజర్వేషన్ల సమ పంపిణీకి, సామాజిక న్యాయానికి నిదర్శనంగా మారిందని బాబాసాహెబ్ స్వప్నం నెరవేరిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసుకుంటూ సంబరాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, మండల కన్వీనర్ నర్సింగ రవి మాదిగ, గడ్డం ఆంజనేయులు, గడ్డం సోమరాజు, నల్ల ఉపేందర్, గండి కరుణాకర్, కుంటి రామచందర్, కుంటి భీమయ్య, లక్ష్మయ్యపేట నరేష్ గట్టి గళ్ళ యాదగిరి, తుడి యాదమ్మ, గువ్వల రవి, శ్రీనివాస్, లింగాల గణపురం గ్రామం మాదిగలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ తీర్పు వెల్లడించిన సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ టపకాయలు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 30ఏళ్ల పోరాటాన్ని ఆరు దశాబ్దాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణమాదిగకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, ఎంఎస్పి నాయకులు అల్వాల నరసింగ రావు, అల్వాలరాజు, ఎంఎస్పి మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి, నల్ల అంజ య్య మాదిగ, మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తరి, బేడ బుడగ జంగం మండల అధ్య క్షుడు సిరిపాటి రాందాస్, చింతల కర్ణాకర్, కూరకుల రవి, కూరకుల సుభాష్, వేచ రేణి వెంకటేష్, అల్వాల అజయ్, అల్వాల స్వామి, రాగిశెట్టి జయరాజు, కర్రె లక్ష్మి నారాయణ, కొలుగురి రాములు, కర్రె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అనూకులంపై డివిజన్ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 30యేండ్ల ఉద్యమ ఫలితంగా భావిస్తున్నామని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్ అన్నారు. జాతి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల విజయంగా భావిస్తున్నామని అన్నారు. వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోడీ, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి, మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

బచ్చన్నపేట : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మీద తీర్పు ఇవ్వడం యావత్ దేశ దళిత జాతి గర్వించదగ్గ విషయమని జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటీ నరేష్ కుమార్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెనువెంటనే సీఎం రేవంత్ రెడ్డి త్వరలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం



హర్షణీయమన్నారు. ఎమ్మార్పీఎస్ నేత మందకష్ణ మాదిగ పోరాటం ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఆయన అన్నారు.

పాలకుర్తి : సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని తీర్పు ఇవ్వడంతో మాదిగ సామాజిక వర్గం సంబరాలు చేసుకుంటున్నారు. మాదిగ జర్నలిస్టు ఫోరం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి సోమ మాదిగ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా 30 ఏళ్లలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదురుకొని మాదిగ మాదిగ ఉపకులాలను ఏకం చేసి యావత్ భారతదేశాన్ని సైతం వర్గీకరణ కోసం ఒప్పించిన ఘనత కష్ణమాధిక తేలుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెరిపెల్లి అశోక్‌మాదిగ, గాదపాక కిరణ్, బిజెపి మండల అధ్యక్షులు దుంపల సంపత్, పసిలాది యాకయ్య తదితరులు ఉన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి ఆధ్వర్యం లో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యకమంలో దండు రామచంద్రం గంప నాగరాజు, గుగ్గిళ్ళ ఆదినారాయణ, గాదేపాక భాస్కర్, గుగ్గిల కుమార్, బండి పెల్లి సోమ నరసయ్య, నాగరాజు, ఇల్లందుల అఖిల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న చిరకాల వాంఛ నెరవేరిన శుభ తరుణం ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డికి కతజ్ఞతలు ఎంపీటీసీ ల ఫోరం జనగామ జిల్లా తొలి అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్స్ వర్గీకరణపై తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం చేసిన అన్నంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంఆ ఎడ్ల వెంకటస్వామి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించారు. తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపెల్లి ప్రభాకర్, తాటికాయల రాజేందర్, తాటికాయల ఎల్లయ్య, పెండ్లి స్వామి, తాటికాయల చేతన్, తీగేలా నాగరాజు, తాటికాయల యాకయ్య, తాటికాయల నర్సింగం, తాటికాయల యాదగిరి, డాక్టర్ అబ్బీడి రత్నాకర్‌రెడ్డి, సింగరాపు వెంకట్రాం నర్సయ్య, తాటికాయల నర్సింగం, తాటికాయల సింహాద్రి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు రాష్ట్రప్రభుత్వాలకు అధికారాలు ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం శుభ పరిణా మం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ తాటికాయలు శరత్ బాబు అన్నా రు.

హసన్‌పర్తి : మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాశాసనం తీర్పు వెలువడిన సందర్భంగా పెద్దఎత్తున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మందకష్ణ మాదిగకి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోరాటం చేసి సాధించుకున్నామంటే అది ప్రజల దీవెనలు, అన్ని రాజకీయ పార్టీల సహకారమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ, బోడ యుగంధర్, రాజారపు భిక్షపతి, మేకల రమేష్ మాదిగ, మాజీ సర్పంచ్ పుల్ల రవి, జన్ను రవీందర్, పుల్ల దుర్గారామ్, బొక్క కుమార్, మేకల హరిశంకర్, రేణుకుంట్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు తాళ్ల రమేష్, మేకల రవీందర్, బొక్క సాంబరాజ్, నమిండ్ల సూర్యం, గొర్రె కిరణ్, జన్ను కిషన్, బోడ రమేష్, పుల్ల నరేష్, రెనుకుంట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కష్ణ మాదిగ ఫ్లెక్సీ కి గురువారం పాలాభిషేకం చేశారు. అనంతరం ఎస్సై ప్రమోద్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, అధికారులు, నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు అరికిళ్ళ దేవయ్య మాట్లాడుతూ ఎస్సీ ఉపవర్గీకరణ కోసం 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసిన కష్ణ మాదిగకు, పాల్గొన్న ఉద్యమకారులకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల ప్రవీణ్, మస్కే రాజు కోగీల సదయ్య పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు సహకరించిన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయ్ రాష్ట్ర నాయకుడు నద్దునూరి రాజేష్ కన్నా కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేకరులత మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల న్యాయం జరిగే విధంగా జీవో ప్రభుత్వం తొందరగా తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో దళితులే అధికంగా పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నార అదేరంగంలో సెక్షన్ లో అర్హత ఉన్న వారికి పదోన్నతులు కల్పించకుండా పారిశుధ్య కార్మికులుగా పనులు చేయిస్తున్నారన్నారు. ఈ సుప్రీంకోర్టు సంచలన తీర్పుతో మా దళితులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 55వ డివిజన్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంఘాల విక్టరీ బాబు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయవాదులు కపిల్ సిబల్, సల్మాన్ ఖుర్షిద్ లు వర్గీకరణకు మద్దతుగా వాదనలు చేశారన్నారు.

గ్రామ సర్పంచ్ పదవిపై యువత గురి

నవతెలంగాణ-ఆత్మకూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల వ్యాప్తంగా ఉన్న అయా గ్రామాలలో అధికంగా సర్పంచ్ గిరిపై యువకులు ఆసక్తి చూపుతున్నారు. ఉన్న ఊరిని అభివృద్ధి చేసుకోవాలని ఆలోచనలో యువకులు రాజకీయం వైపు అడుగులు వేస్తున్నారు. గతంలో సర్పంచ్ అంటే 40 ఏళ్ల పై బడిన వయసు వారు పోటీపడేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. యువకులు రాజకీయంలో రావడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో సర్పంచ్ పదవిపై ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ పథకాలతో పాటుగా గ్రామంలో ఏ సమావేశం ఏర్పాటు చెసినా ప్రజాప్రతినిధులు , ఉన్నతాధికారులు ,ఎవరొచ్చినా మొదటిగా సర్పంచ్ ను సంప్రదిస్తుంటారు. సర్పంచ్ లేనిది ఏ అభివృద్ధి కార్యక్రమాలను జరగవు. ప్రస్తుతం యువత సైతం రాజకీయాల్లోకి రాణించాలని భావిస్తున్నారు. ఇందులో రాణించాలంటే మొదటిగా సర్పంచ్ గా పోటీచేసి గెలిస్తే, మండల స్థాయిలో, ఆ తర్వాత జిల్లా స్థాయి తో పాటు ఉన్నత పదవులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని యువకులు భావిస్తున్నారు. ఇప్పటి నుండే ఆయా గ్రామాల్లో యువకులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సర్పంచ్ కుర్చీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అటు రాష్ట్రంలో, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో యువత సర్పంచ్ పదవి నోటిఫికేషన్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు, ఇప్పటినుంచి గ్రామాల్లో అనేకమంది యువత సర్పంచ్ పదవిపై కన్నే శారు. ఇప్పటికే గ్రామాల్లో తాము పోటిలో ఉంటున్నామని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు. మరికొందరైతే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రచారాలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో పాత రిజర్వేషన్లు కొనసాగిస్తామని సీఎం తెలపడంతో యువకుల్లో మరింత ఉత్సాహం పెరిగింది.

యువత తోనే గ్రామాల్లో అవినీతి రహిత పాలన ....

యువత తోనే గ్రామాల్లో అవినీతి రహిత పాలన సాగుతుందని ప్రజలు భావిస్తున్నారు. యువత ఉన్నత విద్య చదువుకొని ఉంటారు .వారి ఆలోచన పరిజ్ఞానంతో, ముందు చూపుతో ప్రణాళికబద్ధంగా గ్రామాలు అభివద్ధి చేస్తారని ప్రజలు నమ్ముతున్నారు. వేచిచూడాలి మరి గ్రామాల్లో ప్రజలుఎవరిని గెలుపిస్తారో.

సర్పంచ్ పదవికి తీవ్ర పోటీ ....

గ్రామాల్లో మాజీ సర్పంచ్ లతో పాటు గత ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు సర్పంచ్ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈసారైనా గెలవాలని పట్టుదలతో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. తమకు సర్పంచ్ గా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పైరవీలు మొదలు పెట్టారు. ఏదేమైనా మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఒక్కో గ్రామానికి సర్పంచ్ కుర్చీకై ముగ్గురు నుంచి ఐదు గురు పోటీ పడే అవకాశం లేకపోలేదు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఎన్నికలు ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సిందే.

షెడ్యూల్డ్ తెగల సమస్యలపై దృష్టి పెట్టాలి

జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

షెడ్యూల్డ్ తెగల ప్రజల కు సంబంధించిన సమస్యలపై అధికారులు దృష్టి సారించి పరిష్కారం చేయాలని జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమా వేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ఎస్‌టి కమిషన్ సెక్రెటరీ, అదనపు కలెక్టర్(రెవెన్యూ0 ఎం డేవిడ్ అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ తెగల వారికి అందేలా చూడాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు వసతులను కల్పించి పౌష్టికాహారం అం దించాలని ఆదేశించారు. ఎస్టీ, ఎస్సీల భూ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మద్యం బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరించాలని, మెడికల్ కాలేజి నిర్మాణంలో భూమి కోల్పోయిన భూ నిర్వాసితుల సమ స్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యా శాఖలో సమస్యల పరిష్కారం కోసం పలు సూచనలు చేశారు. అనంతరం హుస్సేన్‌నాయక్‌కు పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఎల్ అలివేలు, జెడ్‌పి సీఈఓ నర్మద, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతి బాయి, ఏడి సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో వివిధ సెంటర్లలో రోడ్లపై ఉన్న గుంతలలో సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు కాంక్రీట్ మట్టి పోసి చదును చేశారు. గురువారం పట్టణంలోని ముడుకొట్ల సెంటర్, ఎఫ్.ఆర్.ఓ సెంటర్, ఏరియా హాస్పిటల్, జగన్ కాలనీ, బస్సు స్టాండ్ ప్రాంతాలలో వర్షాల వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్‌తో పాటు పోలిస్ స్టేషన్ సిబ్బంది స్పందించి కాంక్రీట్ మట్టి పోసి చదును చేశ్మారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ సీపీఐ(ఎంఎల్) పార్టీ మాస్ లైన్ పిలుపు మేరకు గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహబూ బాబాద్ డివిజన్ మాస్ లైన్ నాయకుడు కందాల రంగయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ ఆకుల రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా రంగయ్య మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు, పక్కా ఇల్లు లేని పేద కుటుంబాలు చాలా ఉన్నాయి అన్నారు. రేషన్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందో ళన చేపడుతామని హెచ్చరించారు. రైతు సంఘం మండల కమిటీ నాయ కుడు కామ్రేడ్ ఓరుగంటి రామస్వామి, బొల్ల రాములు, జంపాల రాంప్రసాద్, సంపత్, శ్రీనివాస్, వెంకటయ్య, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మహబూబాద్ డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ. .రేషన్ కార్డులు కొత్త పెన్షన్స్, ఇండ్లు, ఇండ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేదలు అనేక సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని, సమస్యలు అన్ని పరిష్కరించాలని కోరారు. నిరుద్యోగ ఖాళీల పై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య టౌన్ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ, జల్లి వెంకన్న, గండు గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎంపీడీవో మృతి

నవతెలంగాణ-బయ్యారం

అనారోగ్యంతో బయ్యారం ఎంపీడీవో బెక్కంటిశ్రీనివాసరావు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన మృతి పట్ల పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు నాయక్ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'నేడు హైదరాబాద్‌లో కృతజ్ఞత సభ'

నవతెలంగాణ-గార్ల

25 ఏండ్లుగా పరిష్కరానికి నోచుకోని భాష పండితుల సమస్య పరి ష్కారానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డిఆర్పి తండా హరిష్, ఆర్పిలు కొలిపాక శ్రీనివాస్, అరుణాదేవి కృతజ్ఞతలు తెలిపారు. మం డలంలోని ముల్కనూరు ప్రభుత్వ పాఠశాలలో గురువారం గార్ల, డోర్నకల్, బయ్యారం మండలాలకు చెందిన భాషా పండితుల కాంప్లెక్స్ సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధి కారంలోకి వచ్చిన కొన్ని నెలల కాలం లోనే భాషా పండితుల సమస్య పరిష్కారం చేయడంతో అంద రికీ పదోన్నతి లభించిందని అన్నారు. నేడు హైదరాబాదు లోని ఎల్‌బి స్టేడి యంలో నిర్వహించే కృతజ్ఞత సభకు హాజరై జయప్రదం చేయాలని కో రారు. ఈ సమావేశంలో భాష పండితులు అబ్దుల్ అజీజ్, రాములు,రజిని, స్నేహలత,దస్తగిరి,జె.వీరన్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం బస్టాండ్‌లో తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం బస్టాండ్‌లో గురువారం మావోయిస్టుల వారోత్సవాలు సందర్భంగా ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. సరైన ధృవపత్రాలు లేని సరైన వాహన దారులకు జరిమానా విధించారు. ముఖ్యంగా కాళేశ్వరం దేవస్థానం కావడంతో వచ్చి పోతుంటారని అందులో కొంతమంది అసాంఘిక శక్తులు ఉంటే అవకాశం ఉంటుందని, వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట స్థానిక సివిల్ పోలీసులు ఉన్నారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత : కలెక్టర్ అద్వైత్ కుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కాలని ప్రభుత్వ పాఠశాలలలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వనజీవి దైద వెంకన్న కలెక్టర్‌కి మొక్కను బహుకరిం చారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కళావతి భాయ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, పీడీ వరలక్ష్మి, తహసీల్దార్ భాగవాన్ రెడ్డి, దైద ఉషారాణి, వడ్డేపల్లి శ్రీనివాస్, మార్నేని కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి తగ్గిన వరద

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలేశ్వరం ప్రాజెక్టుకు తక్కువ మొత్తంలో వరద ప్రవాహం వచ్చి చేరుతోంది దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. గురువారం మేడిగడ్డ బ్యారేజీకి మూడు లక్షల 62 వేల 685 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో వదులుతున్నారు. వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలకు అధికారులు ఎలాంటి హెచ్చ రికలు జారీ చేయలేదు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 8.900 మీటర్లు ప్రవాహం కొనసాగుతోంది.

ఇచ్చిన హమీలను అమలు చేయాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని స్థానిక గ్రామ పంచాయతీలో కిషన్ నాయక్‌కు గురువారం వినతి పత్రం అందించారు. బుధవారం అసెంబ్లీలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై సియం రేవంత్ రెడ్డి అవహేళనగా మాట్లాడిన భాషను ఖండించారు. రేవంత్ రెడ్డి మహిళల కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, నాయకులు గిరి, కిరణ్, దేవేందర్,టీవీ హరి తదితరులు ఉన్నారు.

పినిరెడ్డిగూడెం గ్రామంలో వినతి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హమీలను అమలు చేయాలని పినిరెడ్డిగూడెం టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్వ ర్యంలో పంచాయతీ కార్యదర్శి జి.లలితకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నునావత్ జ్యోతి నరసింహ నాయక్, పి.వీరారెడ్డి, బి.లక్ష్మారెడ్డి, కొండల్ రావు, రావూజీ, డి.శ్రీను తదితరులు ఉన్నారు.

జాగ్రత్తలు పాటించాలి : ఎంపీఓ పద్మ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈ సీజన్ వ్యాధి నుండి బయటపడాలంటే ప్రతి ఒక్కరు జాగ్రత్తలను పాటిం చాలని మండల పంచాయతీ అధికారి పద్మ అన్నారు. మండలంలోని కాసియా తండా గ్రామపంచాయతీ పరిధిలోని గతంలో డెంగ్యూ వచ్చిన వారిల్లలోకి గురువారం వెళ్లి పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా కాసియా తండాలో ఇల్లు తిరిగి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు ఇండ్లలో చెత్తాచదారం లేకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ఆ తండా అంగన్వాడీ సెంటర్‌లో టీచర్ పద్మ పిల్లలకు తగు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చందన, అంగన్వాడీ టీచర్ బానోతు పద్మతో పాటు సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.

వాహన తనిఖీలతో అక్రమ రవాణాకు చెక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరంతరం వాహనాలు తనిఖీ నిర్వహిం చడం వల్ల అక్రమ రవాణాకు, అసాంఘిక కార్యక్రమాలకు చెక్కు పెట్టినట్లు అవుతుందని ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీ నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐలు సిఐలు, సిబ్బంది అన్ని వాహనాలను తనిఖీల వల్ల అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పెరుగెడుతున్నాయని అన్నారు. గంజాయి గుట్కాలు అక్రమ రవాణాకు చెక్ పడుతుందని అన్నారు. పోలీసు యంత్రాంగం రోజు వాహన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

మానుకోట అభివృద్ధికి నిధులు ఇవ్వండి

సిడిఎంఏకు ఎమ్మెల్సీ వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయడానికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు కోరారు. గురువారం శాసనమండలిలో మానుకోట సమస్యలు ప్రస్తావించారు. అనంతరం పట్టణ సమస్యలపై, అభివృద్ధి పనుల కోసం నిధుల విడుదల కోసం అసెంబ్లీ ఆవరణలో సీడీఎంఏ డైరెక్టర్ వీపి గౌతమ్ కు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి రెయిన్ కోట్, డ్రెస్ కోడ్ పంపిణీ

నవతెలంగాణ-గూడూరు



గూడూరు గ్రామపంచాయతీ సిబ్బందికి వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని రెయిన్ కోట్, డ్రెస్ కోడ్ దుస్తులను ఎంపీడీవో వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ గురువారం పంపిణీ చేశారు. గూడూరు గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ అందజేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు భీమ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబరాలు

నవతెలంగాణ-గూడూరు

ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుపై గూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాశం సాంబయ్య, వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు కత్తి స్వామి, ఎమ్మార్పీఎస్ బోడ ఎల్లయ్య మాదిగ, బాష్పాక నవీన్, ఎల్లంకి వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర



పెద్దవంగర నూతన ఎస్సైగా జి ఉపేందర్ ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించారు. గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు ఎస్సై ని కలిసి శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కు పార్టీలకతీతంగా పనిచేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సత్వర న్యాయం అందించాలని కోరారు. ఎస్ఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ పటేల్ నాయక్, కనుకుంట్ల వెంకన్న, రాసాల సమ్మయ్య ఉన్నారు.

గుండంరాజుపల్లి గ్రామం మీదుగా నర్సింహులపేటకు బస్సులు నడపాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని గుండంరాజుపల్లి రాజు పల్లి మీదుగా నరసింహులుపేట మండలానికి కేంద్రానికి బస్సును ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ శివప్రసాద్ గురువారం వినతిపత్రం అందించారు. గత రెండు సంవత్సరాల నుండి ఆ రూట్లలో బస్సు నడపకపోవడం వల్ల విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా కేంద్రం లో చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల చదువు అనేది అందని ద్రాక్షగా మారిందని అన్నారు. గత రెండు సంవత్సరాల ముందు ఆ రూట్లలో బస్సులు నడిపిన దాన్ని మధ్యలోనే ఆపేసి విద్యార్థులకు నష్టం చేస్తున్నారని అన్నారు. కావున డిపో మేనేజర్ గారు స్పందించి గుండంరాజుపల్లి మీదుగా నరసిం హులపేట మండల కేంద్రానికి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీని కమిటీ సభ్యుడు సంజయ్ నాయకులు చందు సురేష్ తేజ పవన్ మహేష్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యరంగానికి తీరని లోటు

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు పోరెడ్డి రమణ రెడ్డి, ఐత తిరుపతి, బానోత్ సేవ్ నాయక్, సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలం గాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యకు అతి తక్కువ నిధులు 7.31శాతం కేటాయించడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యకు 15 నుండి 20శాతం నిధులు కేటాయించాలని అన్నారు. మేనిఫెస్టోలో విద్యకు 20 శాతం నిధులు కేటాయిస్తామని, పాఠశాల పాఠశాల స్థాయి నుండి యూని వర్సిటీ స్థాయి వరకు విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చి విద్యా కార్యక్రమాలు కుంటుపడేలా 7.31 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని ,ప్రతి పాఠశాలకు సర్వీసు వర్కర్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. అరకొర నిధులు కేటాయించి విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ కేటాయిం పులు ఉన్నాయన్నారు. జిడిపి లో 6 శాతం నిధులు, రాష్ట్రాల బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని అనేక విద్యా కమీషన్లు సిఫార్సు చేశాయని అన్నారు. కానీ ప్రభుత్వాలు కేటాయించడం లేదని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు పేరుతో కొన్ని పాఠశాలల్లో మరమ్మతులు మాత్రమే చేశారని, అన్ని పాఠశాలల్లో చేయాల్సిన సివిల్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు ప్రసన్నలక్ష్మి, నేరెళ్ల జోసెఫ్, కోమల, శంకరయ్య, రామకష్ణ, రాందాస్, మట్టి కష్ణ, బోనాల తిరుపతి, మరాఠీ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఫ్యాన్లు దగ్ధం

నవతెలంగాణ-గణపవరం

మండల కేంద్రంలోని ఎర్రమ్మ గడ్డ ఏరియాలో బుధవారం రాత్రి విద్యుత్ శాట్ సర్క్యూట్ కారణంగా పలువురి ఇళ్ళల్లో ఫ్యాన్‌లు కరెంట్ బల్బులు చార్జింగ్ కేబుల్‌లు కాలిపోయినట్లు కాలనీవాసులు తెలిపారు. వర్షాకాలం కారణంగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అవుతుందన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా షార్ట్ సర్క్యూట్‌తో చాలామంది ఫ్యాన్లు కాలిపోయినట్లు తెలిపారు ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి గ్రామాలలో షార్ట్ సర్క్యూట్ కాకుండా చూడాలని కోరారు.

వర్గీకరణపై సూప్రీం తీర్పు సమానత్వానికి భంగం

ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు పిక కిరణ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అగ్రవర్ణ రాజకీయ పార్టీలు కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణను పదే పదే ముందుకు తీసుకొచ్చిఅన్నదమ్ములాంటి మాల మాదిగల మధ్యచిచ్చు పెట్టడం సిగ్గుచేటని ఉత్తర తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ ప్రయత్నాలు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసు కోవచ్చని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు లేదని, ఎస్సీ ఎస్టీలను వర్గీకరించలేమని రాజ్యాంగంలో ఎక్కడ లేదని ఇచ్చిన తీర్పును గౌరవిం చాలన్నారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్, జాతీయ న్యాయశాఖ ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పిందన్నారు. అయినప్పటికీ అగ్రవర్ణ రాజకీయ పార్టీలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను విడదీ యాలని చూస్తున్నారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు నాయకులు వావిళ్ళ రమేష్ బోడ బాపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్



సతెలంగాణ-మల్హర్‌రావు/మహముత్తారం

అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ అన్నారు. గురువారం మహముత్తారం మండల కేంద్రంలో పేరుమండ్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బాధిత కుటుంబాన్ని,అలాగే పెగడపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రామగిరి కిష్టయ్యను, మీనాజిపేట గ్రామంలో తిప్పని రవీందర్ కాలు విరిగిపోయి బాధితున్నీ తదితరులను పరమార్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి..: బీజేపీ

నవతెలంగాణ-చిట్యాల

రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి తమ సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కీర్తి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అధికంగా ఎంపీటీసీ సర్పంచి వార్డు సభ్యులు జెడ్పీటీసీలుగా గెలవాలని ఆకాంక్షించారు. అమలు కాని వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని అన్నారు. అనంతరం చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు చింతల సాంబయ్య తల్లి చింతల కనకలక్ష్మి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి గౌడ్ పార్లమెంట్ కోకన్వీనర్ మండల ఇన్చార్జి లింగంపల్లి ప్రసాద్ రావు బిజెపి రాష్ట్ర జిల్లా మండల శక్తి కేంద్ర బూత్ అధ్యక్షులు చెక్క నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా గురువారం జిల్ల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో విజయోత్సవ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో కృషిచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్, బిజెపి సీనియర్ నాయకులు బట్టు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో న్యాయం

భూపాలపల్లి టౌన్ : ఎస్సి వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడెపాక సంజీవయ్య అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఎస్సీ, వర్గీకరణ సమర్థనీయమని, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడాన్ని హర్షిస్తున్నామని వెనుకబడిన వర్గ అభ్యున్నతికి ఉపయో గపడుతుందని అన్నారు.

మరిపెడ : ఎస్సీ, ఎస్టీ తెగల ఉపవర్గీకరణపై 30 ఏళ్ళుగా మందకృష్ణ మాదిగ చేసిన పోరాట కళ నెరవేరిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ తెలిపారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని మందకష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభి షేకం చేశారు . అనంతరం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, సీనియర్ నాయకులు గాయకులు బి సోమన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జనక స్వామి మాదిగ, దూడపాక వెంకన్న మాదిగ, అయినాల కష్ణ మాదిగ, బాష్పంగు రవి కిరణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ఎస్సీలకు ఏబిసిడి వర్గీకరణ అవసరం ఎంతో ఉందని గుర్తించిన సుప్రీంకోర్టు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తల్లారి అశోక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మాదిగలకు, మాదిగ ఉపకులాల వర్గీకరణ విషయంలో బలపరిచిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంస్థలకు అన్నిటికీ శుభాభివందనాలు తెలిపారు.

చిట్యాల : ఎస్సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయం అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘము మండల అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో అంబేద్కర్ విగ్రహం కి పాలాభి షేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించు కున్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగేందర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నేరేళ్ళ ఓదేలు, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, అంబేద్కర్ వాదులు దొడ్డి కిష్టయ్య, అంబాల అనిల్ బొట్ల ఆనందం, మాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బి సురేష్ ఆధ్వర్యంలో స్వీట్లు బాణసంచా పేల్చి ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉద్యమానికి అండదండలు అందిం చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర కిషన్ రెడ్డి ఉద్య మానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఉద్యమ అభినందనాలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఎమ్మెస్ పి మండల నాయకులు తూటి చెర్ల దుర్గయ్య, అధికార ప్రతినిధి మంథని రవితేజ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య వేమునూరి జక్కయ్య మోతే సమ్మయ్య, లింగాల సాగర్, ప్రవీణ్ పాల్గొన్నారు

గార్ల : ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో గురువారం బాణా సంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, ఎ. శ్రీను,గగన్ బాబు, వెంకన్నపి దాసు, రామకష్ణ, దేవేందర్, కోటయ్య, రవీందర్, గంగా పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోమవరపు రవి ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీం కోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమలి బిక్షపతి, గంట శ్రీనివాస్, సోసైటి వైస్ చైర్మన్ గంగుల సత్య నారాయణ, బైండ్ల పోతురాజు, రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. నాయకులు సంగేపొంగు శ్రీనివాస్, మందుల గణేష్, తుడుం రాజేష్, మబ్బు ప్రశాంత్,పోతురాజు అలెగ్జాండర్, మరికంటి నరేష్, కోట సుధాకంత్, బైగళ్ల వీరబాబు, కొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.